ప్రభాత సూర్య
www.suryaa.news
తెలుగు జాతీయ దిన పత్రిక
వెల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 1 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 28
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


### పేదల ఆరోగ్యానికి కేంద్రం భరోసా..
### వారికి రూ.5 లక్షల ఉచిత బీమా

సాధారణంగా వృద్ధులకు ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఉంటాయి. అయితే లేవలేని వయస్సులో ఉన్న వారికి లక్షలు పెట్టి వైద్యం చేయించడం ఎందుకు? అని ఆలోచించే వారు ఉంటారు. అలాగే లక్షల్లో వైద్యానికి ఖర్చు చేయలేని నిరుపేదలు ఉంటారు. ఈ నేపథ్యంలో వృద్ధుల ఆరోగ్య భరోసాకు కేంద్రం ప్రభుత్వ ప్రధాన మంత్రి వయో వందన స్కీమ్‌ను లాంచ్ చేసింది. ఈ పథకంలో ఎలాంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయో? వృద్ధులకు ఆరోగ్య సంరక్షణ సదుపాయాన్ని బలోపేతం చేయడానికి ప్రధాన ప్రయత్నంలో భాగంగా భారత ప్రభుత్వంఆయుష్మాన్ వయో వందనను ప్రారంభించింది. ఈ పథకాన్ని అక్టోబర్ 2024లో ప్రధానమంత్రి ప్రారంభించారు.


విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news


# అత్యాధునిక సౌకర్యాలతో
# గోశాలల ఏర్పాటు

- డిజైన్లు పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి
- నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ఖరారు చేయాలి
- గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలి
- నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలి
- ఐదు రోజుల్లో తుది మోడల్ ఖరారు



సూర్య హైదరాబాద్

రాష్ట్రంలో అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలను ఏర్పాటుచేయాలని.. ఈ మేరకు పూర్తిస్థాయి ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శనివారం అధికారులతో సమీక్షించారు. గోవుల సంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ, అగ్రికల్చర్ యూనివర్సిటీలుకీ సంబంధిత కళాశాలలు, దేవాలయాలకు చెందిన భూముల్లో గోశాలలను ఏర్పాటు చేయాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ - మిగతా2లో



## ప్రధాని మోదీ దేశ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు

- కాంగ్రెస్ ప్రెసిడెంట్, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే
- ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి చాలా విషయాలను మాట్లాడిల్సి ఉంది
- ఇందులో ట్రంప్ ట్వీట్ పై కూడా చర్చించాల్సిన అవసరం ఉంది
- ఇప్పటికైనా పార్లమెంట్ సెషన్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది

3



## కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేసేవాళ్లు ఏం తింటున్నరో?

- ఉత్తమ్‌వి అన్నీ ఉత్త మాటలే.. వందశాతం రుణమాఫీ ఎక్కడ?
- మహేశ్‌కుమార్ గౌడ్‌వి చిల్లర వ్యాఖ్యలు
- రుణమాఫీ విషయంలో ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరిన సీఎం పత్తాలేడు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

2



## జాతీయ వీరత్వానికి చిహ్నంగా సింధూరం

- ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- ఆపరేషన్ సిందూర్‌ను ఉదహరిస్తూ ఇది భారతీయ మహిళల ధైర్యం, శక్తి, సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది
- దేవుని ఆరాధన, ప్రజల సేవకు దేవి అహల్యాబాయి ఎలాంటి భేదం చూపలేదు
- కాశీలో సేవ చేసే అవకాశం నాకు లభించడం సంతోషకరం

వివరాలు 2లో..

## జీఎస్టీ నమ్మకమే ముఖ్యం




- జీఎస్టీ రిజిస్ట్రేషన్‌లోఅవినీతి..
- నిర్మలా సీతారామన్ రియాక్షన్
- సత్వరమే స్పందించాలని అధికారులకు సూచన
- పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు వాళ్ల నమ్మకాన్ని గెలుచుకోవడమే తమకు చాలా ముఖ్యం

3లో

# ప్రపంచ సుందరి సుచాత

- థాయ్‌లాండ్ సుందరికి కిరీటం
- మొదటి రన్నరప్‌గా ఇథియోపియా భామ
- రెండు, మూడో రన్నరప్‌లుగా పోలండ్, మార్టినిక్ సుందరీమణులు
- సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో విజేతల ప్రకటన
- టాప్-20కే పరిమితమైన మిస్ ఇండియా నందిని గుప్తా




సూర్య హైదరాబాద్

థాయ్‌లాండ్ భామ ఓపల్ సుచాతకు ప్రపంచ సుందరి కిరీటాన్ని అలంకరిస్తున్న మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా. చిత్రంలో మొదటి రన్నరప్ ఇథియోపియా యువతి హాసెట్ డెరెజే, రెండో రన్నరప్ మిస్ పోలండ్ మయా క్లైడా, మూడో రన్నరప్ మార్టినిక్ భామ ఆరేలి జోచిమ్

మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత సొంతం చేసుకున్నారు. మొదటి రన్నరప్‌గా ఇథియోపియా భామ హాసెట్ డెరెజే, రెండో రన్నరప్‌గా మిస్ పోలండ్ మయా క్లైడా, మూడో రన్నరప్‌గా మార్టినిక్ భామ ఆరేలి జోచిమ్ నిలిచారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో విజేతలను మిస్ వరల్డ్ - మిగతా2లో

## 'రఫేల్' కూలిపోవడంపై ఏమంటారు?



- కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలి
- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్
- 'భారత వాయుసేన నిర్దేశిత లక్ష్యాలను ఛేదించి సురక్షితంగా తిరిగి రావడాన్ని మేము స్వాగతిస్తున్నాం
- ఈ ఆపరేషన్‌కు సంబంధించి ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం చాలా ముఖ్యం

3లో

# బీజేపీతో పొత్తు ఉంటుందని ఏమార్చారు

## కవిత వ్యవహారం.. అదంతా ఫ్యామిలీ డ్రామా



- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లోకి..
- వచ్చినప్పుడల్లా కేసీఆర్ ఇదే చెప్పారు
- కేంద్ర మంత్రి బండి సంజయ్
- తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోంది
- "భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది
- కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్

సూర్య హైదరాబాద్

గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీలోని చాలా మంది ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్‌లోకి వచ్చారని.. అలా జరిగిన ప్రతిసారీ కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమై కమలంతో పొత్తు పెట్టుకుంటామని చెప్పి వారిని కాషాయ గూటికి రాకుండా చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. బీఆర్ఎస్ అంటేనే అవినీతి పార్టీ అని, కవితను అరెస్టు చేయకుండా ఉండటానికి బీజేపీతో - మిగతా2లో



## మన ఫైటర్ జెట్స్‌ను కోల్పోయాం

- ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది
- పాక్ తో జరిగిన యుద్ధంలో భారత్ ఫైటర్ జెట్స్‌ను కోల్పోయిన మాట వాస్తవమే
- యుద్ధం అన్నాక కొన్ని ఇలా జరుగుతూనే ఉంటాయి
- మనం ఎన్ని కోల్పోయాం అనేది ప్రశ్న కాదు
- భారత బలగాల సీడీఎస్ అనిల్ చౌహాన్

3లో

# అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

## ప్రజా ప్రభుత్వ ప్రగతి నివేదికలో వెల్లడి

సూర్య హైదరాబాద్

పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఏడాదిన్నరలో పలు పథకాలు, కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రజాప్రభుత్వం వెల్లడించింది. కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని, విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లు తీసుకువచ్చామని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న రాజీవ్ యువవికాసం కింద రూ.6 వేల కోట్లతో 5 లక్షల మంది యువతకు స్వయం - మిగతా2లో



# ప్రపంచ సుందరి 'సుచాత'

-మొదటిపేజీ తరువాయి

ఆర్గనైజేషన్ సీఈవో జూలియా మోర్లే ప్రకటించారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో శనివారం ఉత్కంఠభరితంగా ఫైనల్స్ జరిగాయి. ప్రపంచ సుందరిగా గెలిచిన థాయ్‌లాండ్ భామ ఓపల్ సుచాతకు మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా కిరీటాన్ని అలంకరించారు. సుచాతకు రూ.8.5 కోట్ల ప్రైజ్‌మనీ అందనుంది. 21 ఏళ్ల సుచాత ఇంటర్నేషనల్ రిలేషన్స్ స్టూడెంట్, మోడల్. 2024 మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ పోటీల్లో మూడో రన్నరప్‌గా నిలిచిన ఆమెకు త్రుటిలో కిరీటం చేజారింది. ఈసారి మిస్ వరల్డ్ కిరీటాన్ని దక్కించుకున్నారు. థాయ్‌లాండ్ నుంచి మిస్ వరల్డ్ టైటిల్ గెలుచుకున్న తొలి భామగా నిలిచారు. భారత్ తరఫున పోటీల్లో పాల్గొన్న నందిని గుప్తాకు నిరాశే ఎదురైంది. టాప్–20కి ఆమె పరిమితమైంది. హైదరాబాద్ వేదికగా మూడు వారాలపాటు జరిగిన మిస్‌వరల్డ్ పోటీలు విజయవంతమయ్యాయి. రాష్ట్రంలో మొట్టమొదటిసారి జరిగిన ఈ పోటీల్లో ప్రపంచవ్యాప్తంగా 108 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొన్నారు. శనివారం నాటి ఫైనల్ పోటీలు అన్నిదేశాల సుందరీమణుల పరిచయం, ర్యాంప్‌వాక్‌తో ప్రారంభమయ్యాయి. డిజైనర్ అర్చనా కొచ్చర్ డిజైన్ చేసిన తెలంగాణ, భారతీయ సంప్రదాయ పట్టు వస్త్రాలతో ముద్దుగుమ్మలు మరింత మెరుస్తూ సభికులకు అభివాదం చేశారు. ఆ తర్వాత టాప్ 40లోకి అర్హత సాధించిన దేశాలను ఖండాల వారీగా వేదికపై ఆహ్వానించారు. అమెరికా–కరేబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా–ఓషియానాలో ఒక్కో ఖండం నుంచి పది మందికి చోటు కల్పించారు. తర్వాత టాప్ 20, టాప్ 8ను ఎంపిక చేశారు. మిస్ వరల్డ్‌గా గెలిస్తే ఏం చేస్తారనే ఉమ్మడి ప్రశ్నను వీరిని అడిగారు. 45 సెకన్లలో అత్యుత్తమంగా సమాధానం చెప్పిన నలుగురిని ఆయా ఖండాల విజేతలుగా ఎంపిక చేశారు. వీరిలో ప్రపంచ సుందరిని తేల్చేందుకు న్యాయనిర్ణేతలు ప్రశ్నలు అడిగారు. ఇచ్చిన సమాధానాల ఆధారంగా మిస్ వరల్డ్ 2025గా థాయ్‌లాండ్ భామను ప్రకటించారు.

**న్యాయ నిర్ణేతలు వీరే**

పోటీలకు నటులు సోనూసూద్, రానా దగ్గుబాటి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్ సుధారెడ్డి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్, మాజీ మిస్ ఇండియా నమ్రత శిరోద్కర్, మాజీ మిస్ ఇంగ్లాండ్ కెరినా టిర్రెల్, 72వ మిస్‌వరల్డ్ అఫిషియల్ స్టేజ్ డైరెక్టర్ డోనా వాల్ష్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. జ్యూరీ ఛైర్‌పర్సన్‌గా జూలియా మోర్లే ఉన్నారు. 2016



మిస్‌వరల్డ్ స్టెఫాని డెల్, ప్రజెంటర్ సచిన్ కుంభార్ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

**అలరించిన నృత్యాలు..**

బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ నృత్య ప్రదర్శనలతో అలరించారు. నాటు నాటు తెలుగు పాటకు స్టెప్పులతో ఆడిటోరియం దద్దరిల్లింది. మిస్ ఇండియా నందిని గుప్తాతో సహా మిగతా పోటీదారులు వారి స్థానాల్లోనే పాటకు తగ్గట్టుగా నృత్యాలు చేస్తూ అలరించారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులతోపాటు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దంపతులు, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రముఖ నటుడు చిరంజీవి దంపతులు, ఇతర సినీ ప్రముఖులు, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, సీఎం రమేశ్, నటి కుష్బూ, నటుడు మహేశ్‌బాబు కుమార్తె ఘట్టమనేని సితార, తదితరులు పాల్గొన్నారు.

**పలువురు విదేశీ అతిథులు**

పోటీల్లో పాల్గొన్న సుందరీమణుల తల్లిదండ్రులు, బంధువులు పలువురు ఫినాలేకు వచ్చారు. విజేత మిస్ థాయ్‌లాండ్ సమీప బంధువులతోపాటు ఫిలిప్పీన్స్ సహా ఇతర దేశాల నుంచి పలువురు పాల్గొన్నారు. 3,500 మంది ప్రత్యక్షంగా పోటీలను తిలకించగా.. ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో టీవీల్లో, ఓటీటీల్లో ప్రత్యక్ష ప్రసారంలో కోట్ల మంది వీక్షించారు. అట్టహాసంగా జరిగిన పోటీలు సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమై రాత్రి 9.30 గంటలకు వరకు సాగాయి.

**మూడు వారాలపాటు..**

తెలంగాణలో ప్రపంచ సుందరి పోటీల సందడి మూడు వారాలకు పైగా కొనసాగింది. మే నెల ఆరు, ఏడు తేదీల్లో వివిధ దేశాల భామలు హైదరాబాద్‌కు చేరుకోగా అదే నెల 10న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోటీలు ప్రారంభించారు. శనివారం రాత్రి 72వ మిస్ వరల్డ్ పోటీలు ముగిసినట్లు నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ప్రకటించారు.

**ప్రతి ఒక్కరూ విజేతలే: సీఎం రేవంత్‌రెడ్డి**

తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచం ముందుంచేందుకు మిస్ వరల్డ్ పోటీలు దోహదపడ్డాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సంస్కృతిని, చరిత్రను, విలువలను గర్వంగా ప్రదర్శించామని పేర్కొన్నారు. 72వ మిస్ వరల్డ్ కిరీటాన్ని కైవసం చేసుకున్న ఓపల్ సుచాతను అభినందించారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరిలోనూ విజేతలు ఉన్నారని అన్నారు. "మిస్ వరల్డ్ పోటీదారులు వారి నిబద్ధత, మేధస్సు, విలువలు, అందం, ఉద్దేశాలను ఆవిష్కరించారు. ఈ పోటీల ద్వారా 'తెలంగాణ రైజింగ్'ను ప్రపంచానికి పరిచయం చేశాం. ప్రపంచమంతా ఒకే మాట చెబుతుంది తెలంగాణ జరూర్ ఆనా(తెలంగాణకి తప్పకుండా రావాలి)" అని సీఎం పేర్కొన్నారు.

**తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటాం: మంత్రి జూపల్లి**

మిస్‌వరల్డ్ పోటీలతో తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని, పర్యాటక ప్రదేశాలను ప్రపంచానికి చాటిచెప్పామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో, దిశానిర్దేశంతో అత్యంత ప్రతిష్ఠాత్మక పోటీలను ఘనంగా నిర్వహించాం. రాష్ట్రానికి ఇది గొప్ప విషయం. ఈ పోటీలతో తెలంగాణలో పర్యాటకం పెరుగుతుంది. ప్రభుత్వంలోని అన్ని విభాగాలు సమగ్ర కార్యాచరణ, సమన్వయంతో నిర్విరామంగా కృషి చేయడంతో ఇది విజయవంతమైంది' అని శనివారం రాత్రి ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు

# అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

ఉపాధి పథకాలు అందించనున్నామని వివరించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి తెలంగాణ ఆర్థిక పరిస్థితి అప్పులకుప్పగా ఉందని, ప్రజాప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఇప్పటివరకు గత అప్పుల్లో అసలు, వడ్డీ కలిపి రూ.1,53,359 కోట్లు చెల్లించామని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి చేపట్టిన పథకాలు, ప్రణాళికలు, కార్యక్రమాలపై శనివారం నివేదిక విడుదలైంది.

**ఎస్సీ వర్గీకరణ పూర్తిచేశాం**

"ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ పూర్తిచేశాం. కొత్తగా 30 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేశాం. తెలంగాణ ఆడ బిడ్డకు నిలువెత్తు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశాం. అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గేయాన్ని రాష్ట్ర గీతంగా ఆమోదించాం. హైదరాబాద్‌లో దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్‌సిటీ ఏర్పాటు చేయనున్నాం. పాతబస్తీ మెట్రో నిర్మాణంతో పాటు ఫేజ్–2 కింద రూ.24,237 కోట్లతో 76.4కి.మీ మార్గాన్ని కొత్తగా అందుబాటులోకి తీసుకురానున్నాం. ఇప్పటివరకు 58,868 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. అంగన్‌వాడీ కేంద్రాల్లో 14,236 పోస్టులు భర్తీ చేయాలని నిర్ణయించాం. భూభారతి చట్టాన్ని తెచ్చాం. ప్రపంచ సుందరి 2025 పోటీలకు హైదరాబాద్ వేదికగా నిలిచింది. ప్రతి నియోజకవర్గానికి రూ.10కోట్ల చొప్పున ప్రత్యేక నిధులు కేటాయించాం. ప్రజాప్రభుత్వం ఒకేసారి 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణాలు మాఫీ చేసింది. రైతు భరోసా కింద ఏడాదికి ఎకరాకు రూ.12 వేలు చెల్లిస్తున్నాం. 2024–25 ఏడాది యాసంగి పంట కాలానికి 54.74 లక్షల మంది రైతులకు రూ.4,666.59 కోట్లు ఇచ్చాం. సన్నరకాలు పండించే రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తున్నాం. 26,620 రైతు కుటుంబాలను రైతు బీమా కింద ఆదుకున్నాం.

**సంక్షేమం.. విద్యకు అత్యంత ప్రాధాన్యం**

విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు విద్యా కమిషన్ ఏర్పాటు చేశాం. నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా సమీకృత గురుకులాన్ని నిర్మిస్తున్నాం. ఇప్పటికే 58 సమీకృత గురుకులాల నిర్మాణానికి రూ.11,600 కోట్లు విడుదల చేశాం. విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచాం. టీజీపీఎస్సీ ప్రక్షాళన జరిగింది. ప్రభుత్వ పరిధిలో 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాలుగా మార్చేందుకు టాటా టెక్నాలజీస్‌తో కలిసి రూ.2,700 కోట్లతో పనులు చేపట్టాం. యంగ్ ఇండియా స్కిల్స్



వర్సిటీ ఏర్పాటు చేశాం. గిగ్ వర్కర్ల కుటుంబాలకు రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుంది. గల్ఫ్‌కార్మికులు మరణిస్తే బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నాం. పోడు భూముల్లో వ్యవసాయం కోసం ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని ప్రారంభించాం. ఓఆర్ఆర్ చుట్టూ మహిళా రైతుబజార్లు ఏర్పాటు చేస్తాం. దాదాపు 2.82 లక్షల స్వయం సహాయక సంఘాలకు రూ.22,794 కోట్ల రుణాలు అందించాం.

ఆన్‌లైన్ బెట్టింగ్, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నాం. యాదాద్రి థర్మల్ స్టేషన్‌లోని 800 మెగావాట్ల యూనిట్–2ను సీఎం రేవంత్‌రెడ్డి జాతికి అంకితమిచ్చారు. సింగరేణి సంస్థలో 441 మందికి కారుణ్య నియామకాలు అందించాం. పొరుగుసేవలు, ఒప్పంద ఉద్యోగాల్లో 80శాతం స్థానికులకు ఇవ్వనున్నాం. గోషామహల్‌లో 32 ఎకరాల విస్తీర్ణంలో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నాం.

**పరిశ్రమలు.. మౌలిక సదుపాయాలు**

పారిశ్రామిక అభివృద్ధికి మెగా మాస్టర్ పాలసీ–2050 తెచ్చాం. దావోస్‌లో తెలంగాణకు రూ.1,82,900 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రూ.2,232 కోట్లతో రాజీవ్ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన జరిగింది. హైదరాబాద్–నాగ్‌పూర్ హైవేపై రూ.1,580 కోట్లతో డబుల్ డెక్కర్ కారిడార్ వచ్చింది. ఎస్సెల్బీసీ సొరంగం పనులకు రూ.4,658 కోట్లు మంజూరు చేశాం. రూ.18 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్ నిర్మిస్తున్నాం. చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు హైడ్రా ఏర్పాటైంది. చేనేత కార్మికుల కోసం తెలంగాణ చేనేత అభయహస్తం పథకం అమల్లోకి తెచ్చాం.

**సీఎం సహాయ నిధి కింద 2.87 లక్షల మందికి మేలు**

సీఎం సహాయనిధి కింద 2.87 లక్షల మందికి మేలు జరిగింది. వారికి రూ.1,226 కోట్లు చెల్లించాం. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలు, విద్యార్థినులు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. వారికి రూ.5,997 కోట్లు ఆదా అయింది. 'ఆరోగ్యశ్రీ'ని రూ.10 లక్షలకు పెంచాం. 5,95,888 మందికి రూ.2,388.7 కోట్ల మేర వైద్యసేవలందాయి. చేయూత పథకం కింద వృద్ధులు, నేతకార్మికులు, ఒంటరి మహిళలు... ఇలా వివిధ కేటగిరీల్లో కలిపి 42.44 లక్షల మందికి రూ.982 కోట్లు అందించాం. గృహజ్యోతి పథకం కింద 50.73 లక్షల పేద కుటుంబాలు ఉచిత విద్యుత్తు పొందుతున్నాయి. 42.90 లక్షల మందికి రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. ఈ రెండు పథకాలకు రూ.2,763 కోట్లు ఖర్చు చేశాం. రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేశాం. యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మార్చడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాం. తితిదే తరహాలో బోర్డు ఏర్పాటు చేశాం. ఆలయ విమాన గోపురానికి 60 కిలోల బంగారంతో తాపడం చేయించాం" అని ప్రజా ప్రభుత్వం వివరించింది.

## బీజేపీతో పొత్తు ఉంటుందని ఏమార్చారు

-మొదటిపేజీ తరువాయి

కలవడానికి బీఆర్ఎస్ ప్రయత్నించిందని చెప్పారు. కుటుంబ పార్టీని తాము దగ్గరకు రానివ్వలేదని తెలిపారు. శనివారం కరీంనగర్‌లో సంజయ్ విలేకరులతో మాట్లాడారు. ఈటల రాజేందర్, హరీశ్‌రావు భేటీ విషయం తెలియదని, ఇదంతా కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా అని తెలిపారు.

కవిత విషయంలోనూ అదే డ్రామా నడుస్తోందని చెప్పారు కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నిర్మాణ దర్శకత్వంలో కవిత పాత్రధారిగా చార్‌పత్తా సినిమా నడుస్తోందన్నారు. కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు మేలు జరుగుతుందా..? అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలపై చర్చ జరగకుండా చిట్‌చాట్‌ల పేరుతో ప్రజల దృష్టిని మళ్లించే కుట్ర జరుగుతోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ముమ్మాటికీ దేశ ద్రోహమే అని సంజయ్ అన్నారు. సైన్యం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా, పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచి పోషించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ అవినీతి, కాళేశ్వరం ప్రాజెక్టు, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, ఫాంహౌస్, ఫార్ములా–ఈ రేసు కేసుల విషయంలో అరెస్టులు ఉంటాయని చెప్పి కాంగ్రెస్ మాట తప్పిందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని చూస్తున్నాయని, వాళ్లెన్ని కుట్రలు చేసినా అది జరగదని చెప్పారు. వేములవాడ రాజన్న ఆలయ పరిధిలో 18 గోవులు చనిపోవడంపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరికాదని సంజయ్ అన్నారు.

## 'రఫేల్' కూలిపోవడంపై ఏమంటారు?

దిల్లీ

ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత యుద్ధ విమానం రఫేల్ కూలిపోయినట్లు వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. బ్లూమ్‌బర్గ్ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) అనిల్ చౌహాన్ స్వయంగా ఈ విషయాన్ని ధ్రువీకరించినందున కేంద్రం దీనిపై స్పందించాలని అన్నారు. ఆయన శనివారం ఇక్కడ ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. "భారత వాయుసేన నిర్దేశిత లక్ష్యాలను ఛేదించి సురక్షితంగా తిరిగి రావడాన్ని మేము స్వాగతిస్తున్నాం. అయితే మన యుద్ధవిమానం కూలిపోయిందన్న విషయంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. పాకిస్థాన్‌కు చెందిన ఎన్ని యుద్ధవిమానాలు కూలిపోయాయో చెప్పాలి. యుద్ధ విమానాలు కూలిపోవడం గురించి బ్లూమ్‌బర్గ్ విలేకరి సీడీఎస్ అనిల్ చౌహాన్‌ను అడిగినప్పుడు 'అవి ఎందుకు కూలిపోయాయి? ఏం తప్పులు జరిగాయన్నది ఇక్కడ చాలా ముఖ్యం' అన్నారు. ఇదే విషయాన్ని మా నాయకుడు రాహుల్‌గాంధీ చెబితే ఆయనకు వ్యతిరేకంగా అధికారపార్టీ నాయకులు తీవ్ర ప్రచారం చేశారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించి ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం చాలా ముఖ్యం. దానికి, దేశభక్తికి ముడిపెట్టొద్దు. కూలిన యుద్ధవిమానం గురించి అడిగినప్పుడు కాంగ్రెస్ నాయకులను దేశభక్తి లేని వారిగా చిత్రీకరించే ప్రయత్నం చేసిన భాజపా నాయకులు... సీడీఎస్ అనిల్ చౌహాన్ దేశభక్తిని కూడా ప్రశ్నిస్తారా? గాంధీ కుటుంబాన్ని మించిన దేశభక్తులు లేరు. దేశ సమగ్రత కోసం ప్రాణాలను త్యాగంచేసిన చరిత్ర గాంధీ కుటుంబానికి ఉంది. వారి దేశభక్తిని ప్రశ్నించే అర్హత అధికారపార్టీ నాయకులకు లేదు. ఇరుదేశాల డీజీఎంవోలు కాల్పుల విరమణ గురించి చెప్పక ముందే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దాని గురించి ఎలా ప్రకటించారన్న దానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకూ సరైన సమాధానం చెప్పలేదు. ఎయిర్ మార్షల్ ఏకే భారతి చెప్పినట్లు పైలట్లు ఇళ్లకు సురక్షితంగా తిరిగి వచ్చినా యుద్ధ విమానాలు మాత్రం వైమానిక కేంద్రానికి తిరిగి రాలేదు. వాయు సేన అధిపతి ఏపీ సింగ్ కూడా ఇటీవల సీఐఐ సమావేశంలో మాట్లాడుతూ యుద్ధవిమానాలు, ప్రతిభావంతులైన సిబ్బంది కొరతపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. ఈ పరిస్థితుల ప్రకారం ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సునిశితంగా సమీక్షించుకొని భవిష్యత్తులో వేయబోయే అడుగులపై పూర్తి పారదర్శకంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది" అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

## కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేసేవాళ్లు ఏం తింటున్నరో?

సిద్దిపేట/ హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులు రెండు పంటలు పండించుకుంటుంటే, కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేసేవాళ్లు కొందరు ఏం తింటున్నారో అర్థం కావడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సిద్దిపేట రూరల్ మం డలం రాఘవాపూర్‌లో, నారాయణరావుపేట మండలం గుర్రాలగొందిలో బోనాల ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాళేశ్వరంతో ఎలాంటి ఉపయోగం జరగలేదని ఉత్తి మాటలు చెబుతున్న ఉత్తమ్ కుమార్‌రెడ్డికి మండుటెండల్లో మత్తళ్లు దుంకుతున్నా, చెరువుల్లో నీళ్లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ఏ ఒక్క గ్రామంలోనూ వంద శాతం రుణమాఫీ చేయలేదన్నారు. రుణమాఫీ విషయంలో ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరిన సీఎం పత్తాలేడని విమర్శించారు. కాగా, పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉండి మహేశ్ కుమార్ గౌడ్ చేస్తున్న చిల్లర వ్యాఖ్యలను తీవ్రం గా ఖండిస్తున్నట్లు హరీశ్ రావు ఎక్స్‌లో పేర్కొన్నారు. 'బట్ట కాల్చి మీద వేసినంత మాత్రాన అబద్ధాలు, నిజంఅయిపోవు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప, మీలాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడను' అని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. కాగా, కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్, బీజేపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల ముందుంచడానికి జూన్ 2న తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

**బహిరంగ మార్కెట్లో సింగరేణి విద్యుత్**

మిగులు విద్యుత్‌ను బహిరంగ మార్కెట్లో అమ్ముకునేందుకు సింగరేణి సంస్థకు ప్రభుత్వం అనుమతిచ్చింది. సింగరేణికి మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రంతో పాటు పలు చోట్ల 300 మెగావాట్లకు పైగా సోలార్ ప్లాంట్లు ఉన్నాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు సరఫరా చేయగా మిగిలే విద్యుత్‌ను ఓపెన్ యాక్సెస్‌లో విక్రయించడానికి సింగరేణి సంస్థకు అనుమతిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ విక్రయ ప్రక్రియను శనివారం రాత్రి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ప్రారంభించారు. సింగరేణి ఏటా 1,200 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తుండగా ఇందులో అధిక భాగం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది. మిగిలే విద్యుత్తును దేశంలోని రాష్ట్రాలు, సంస్థలకు బహిరంగ విపణిలో విక్రయించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనుమతిచ్చారని బలరామ్ తెలిపారు.

## అత్యాధునిక సౌకర్యాలతో గోశాలల ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

మండలం ఎంకేపల్లిలో ఏర్పాటుచేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ఖరారు చేయాలని నిర్ణయించారు. గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గోశాలల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలని.. ఒక్కోటి కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా.. గోవులు మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు. గోశాలల నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములనుచేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు.

# జాతీయ వీరత్వానికి చిహ్నంగా సింధూరం

**భోపాల్:** సింధూరం సంప్రదాయకంగా వివాహ బంధానికి చిహ్నమైనప్పటికీ, ఇప్పుడు అది నారీ శక్తి జాతీయ వీరత్వానికి చిహ్నంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ఉదహరిస్తూ ఇది భారతీయ మహిళల ధైర్యం, శక్తి, సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన చెప్పారు. మధ్యప్రదేశ్ భోపాల్‌లో శనివారం నిర్వహించిన మహిళా శక్తీకరణ మహా సమ్మేళనంలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. దేవి అహల్యాబాయి హోల్కర్ 300వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

**పేదలకు సాయం..**

దేవుని ఆరాధన, ప్రజల సేవకు దేవి అహల్యాబాయి ఎలాంటి భేదం చూపలేదని ప్రధాని మోదీ అన్నారు. ఆమె పేదల జీవితాల్లో పురోగతి కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని చెప్పారు. కాశీలో సేవ చేసే అవకాశం నాకు లభించడం సంతోషకరమన్నారు. అక్కడే అహల్యాబాయి అభివృద్ధి పనులకు మొదట పునాది వేశారని మోదీ గుర్తు చేసుకున్నారు. ఆమె మహిళలను చేనేత రంగంలో శక్తివంతం చేశారని, నీటి సంరక్షణతో రైతులు ఎక్కువ ఆదాయం పొందేలా సహాయం డ్డారని వెల్లడించారు. స్త్రీలకు కూడా ఆస్తి హక్కులు ఉండాలని, భర్తలు అకాల మరణం చెందినా తిరిగి వివాహం చేసుకోవచ్చని అహల్యా ఆ కాలంలో చెప్పారని మోదీ అన్నారు.



**అనేక కుటుంబాలకు**

అహల్యాబాయి గిరిజన సమూహాల కోసం కూడా కృషి చేశారని, వారికి వ్యవసాయ భూములు కేటాయించి అభివృద్ధికి తోడ్పడ్డారని ప్రధాని అన్నారు. జూనాగఢ్ నుంచి కుటుంబాలను మహేశ్వర్‌కు తీసుకొచ్చి, మహేశ్వరీ చీరల తయారీలో నైపుణ్యం నేర్పించారన్నారు. ఇది ఇప్పటికీ అనేక కుటుంబాలకు ఆదాయ వనరుగా ఉందని మోదీ తెలిపారు. అహల్యాబాయి అభివృద్ధి, పురోగతికి చిహ్నమని.. ప్రజలు ఇచ్చిందే మనకు సొంతమని ఆమె చెప్పారని మోదీ ప్రస్తావించారు.


**మహిళల కోసం..**

ప్రస్తుత ప్రభుత్వం నీటి సరఫరా, గ్యాస్ కనెక్షన్, విద్యుత్ సరఫరా, వైద్య సంక్షేమ పథకాల ద్వారా సమాజ పురోగతి కోసం కృషి చేస్తోందన్నారు మోదీ. గతంలో మహిళలు తమ అనారోగ్యాలను దాచుకునేవారు. తమ కుటుంబంపై భారం కాకూడదని భావించేవారు. కానీ, ఇప్పుడు ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా ఐదు లక్షల రూపాయల వరకూ వైద్య సహాయం పొందుతున్నారని మోదీ చెప్పారు. మూడు కోట్ల మహిళలను లఖ్‌పతి దీదీలుగా చేస్తామని మేము వాగ్దానం చేశాం. ఇప్పుడు వేలాది మంది మహిళలు స్వయం సహాయక బృందాలతో అనుసంధానమై ఉన్నారు. భారతదేశం గొప్ప సంస్కృతి కలిగిన దేశం. మన సంప్రదాయంలో సింధూరం నారీ శక్తికి చిహ్నం. శ్రీరాముడిని ఆరాధించడానికి హనుమంతుడు కూడా సింధూరం ఉపయోగించాడని ప్రధాని మోదీ ప్రస్తావించారు.

# కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం

హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భారాస, తెలంగాణ జాగృతి రెండు కళ్లలాంటివని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కాళేశ్వరం కమిషన్ ఆయనకు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈ నెల 4న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా చేపడతామని ప్రకటించారు. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోబోమన్నారు. బంజారాహిల్స్‌లో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. అనంతరం విలేకరులతో కవిత మాట్లాడుతూ... "కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఏటా 20 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చినందుకు కేసీఆర్‌కు నోటీసులిచ్చారా? కేసీఆర్‌కు నోటీసులివ్వడమంటే యావత్తు తెలంగాణకు ఇచ్చినట్లే. గోదావరిలోని మన నీటిని ఏపీకి తరలించుకుపోతుంటే సీఎం రేవంత్‌రెడ్డి నోరు మెదపడం లేదు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం తీసుకొస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణకు రాజీవ్‌కు సంబంధమేంటి? రాష్ట్ర యువకుల కోసం చేపట్టే ఏ పథకానికైనా తెలంగాణవాదుల పేర్లు పెట్టాలి. బీసీ బిల్లును డీప్‌ఫ్రిజ్‌లో పెట్టే ప్రయత్నం చేస్తే భాజపాకి సెగ తాకేలా పోరాటాలు చేస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే వరకు, మహిళలకు రూ.2,500, ఆడపిల్లలకు స్కూటీలు సాధించే వరకు ఉద్యమిస్తాం. మా పోరాటాలు చూసి కొందరు ఓర్వలేకపోతున్నారు. జాగృతిలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విభాగాలను ఏర్పాటు చేస్తాం" అని స్పష్టం చేశారు. జాగృతి నేతలు నవీన్ ఆచారి, కుసుమ రజిత, రూప్‌సింగ్, శ్రీధర్‌రావు, బొల్లా శివశంకర్ పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ జాగృతి కార్యాలయ కార్యదర్శిగా పొన్నమనేని బాలాజీరావును నియమించినట్లు కవిత ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి భారాస నేతలు దూరంగా ఉన్నారు. ప్రతి సమావేశానికి భారాస కండువాతో వచ్చే కవిత, ఈసారి 'జాగృతి' కండువాతోనే హాజరయ్యారు. కార్యాలయంలోనూ ప్రొ.జయశంకర్, కేసీఆర్ చిత్రపటాలు మాత్రమే ఉండటం గమనార్హం.




## రాహుల్ గాంధీ, ప్రియాంకలను చూస్తే...

# మనకు కనిపించని ఆదర్శ నీతి

**న్యూఢిల్లీ :** రాహుల్ గాంధీ, ప్రియాంకా వాద్రా పరిచయం అక్కరలేని పేర్లు. రాహుల్‌గాంధీ ఎప్పటి నుంచో ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటున్నారు. ఇక మొన్నటి వరకు పరోక్ష రాజకీయాలో కీలక పాత్ర పోసించిన ప్రియాంక వాద్రా కూడా ఇప్పుడు ప్రత్యేక రాజకీయాలోఅడుగు పెట్టారు. లోక్‌సభ ఉప ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. భారత రాజకీయాల్లో అత్యంత ప్రముఖ మైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందిన సోదరులు. వీరి తాత జవహర్‌లాల్ నెహ్రూ, అమ్మమ్మ ఇందిరా గాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ?భారత ప్రధానమంత్రులుగా పనిచేసిన వారసత్వంలో భాగంగా, రాహుల్ మరియు ప్రియాంకా రాజకీయ జీవనం కూడా సమాజ సేవ, నాయకత్వంతో నిండి ఉంది. వీరికి ప్రాంతీయ పార్టీల వారసుల తరహాల్లో అధికార ఆకాంక్ష లేదు. పదవుల కోసం పోటీ కన్నా, ఒకరికోసం ఒకరు నిలబడటం, త్యాగాలు చేయడం ద్వారా ఆదర్శంగా నిలుస్తారురాహుల్ గాంధీ 2004లో అమేథీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా రాజకీయ జీవనం ప్రారంభించారు, అదే సమయంలో ప్రియాంకా తన తల్లి సోనియా గాంధీ, సోదరుడి తరపున ఎన్నికల ప్రచారాల్లో కీలక పాత్ర పోషించారు. 2019లో ప్రియాంకా అధికారికంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులై, ఉత్తర ప్రదేశ్‌లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశారు. 2024లో రాహుల్ వయనాడ్ స్థానాన్ని వదులుకోవడంతో, ప్రియాంకా ఆ స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికై, కాంగ్రెస్ పార్టీకి మరో బలమైన స్వరంగా మారారు. ఈ సందర్భంలో రాహుల్, ప్రియాంకా కోసం ప్రచారం చేస్తూ, వయనాడ్‌ను కేరళలో అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా మార్చాలని సవాల్ విసిరారు, ఇది వారి సోదర బంధాన్ని మరింత హైలైట్ చేసింది..ప్రాంతీయ పార్టీల్లో పదవులు కూడా వారసత్వంగానే వస్తుంటాయి. కొడుకు, కూతురునే అధినేతలు వారసులుగా ప్రకటించే సంప్రదాయం ఉంది. అలా ఇవ్వని పక్షంలో గొడవలు పార్టీని చీల్చినవారూ ఉన్నారు. కానీ, రాహుల్, ప్రియాంకా మధ్య అధికార ఆధిపత్యం కోసం ఎలాంటి పోటీ లేదు. రాహుల్ 2024 ఎన్నికల్లో రాయ్‌బరేలీ, వయనాడ్ రెండు స్థానాల్లో గెలిచినప్పుడు, వయనాడ్ స్థానాన్ని ప్రియాంకా కోసం వదిలిపెట్టారు, ఇది వారి నిస్వార్థ స్వభావాన్ని చాటుతుంది. ప్రియాంకా కూడా రాయ్‌బరేలీ, అమేథీలలో తన తల్లి, సోదరుడి కోసం నిరంతరం కృషి చేస్తూ, పార్టీ కార్యకర్తల మధ్య విభేదాలను సమన్వయం చేసేందుకు తన వంతు కృషి చేశారు. వీరి ఈ త్యాగ గుణం, ఒకరి విజయం కోసం మరొకరు వెనక్కి తగ్గడం ద్వారా, రాజకీయాల్లో అరుదైన సోదర బంధానికి ఉదాహరణగా నిలుస్తుంది.రాహుల్, ప్రి యాంకా బంధం కేవలం రాజకీయ సహకారానికే పరిమితం కాదు, ఇది వ్యక్తిగత స్థాయిలో కూడా లోతైన ప్రేమను ప్రతిబింబిస్తుంది. రాహుల్ తన సోదరి కోసం వయనాడ్ స్థానాన్ని వదులుకోవడం, ప్రియాంకా తన సోదరుడి ఎన్నికల ప్రచారాల్లో అండగా నిలవడం, ఈ చర్యలు వారి పరస్పర గౌరవాన్ని, ప్రేమను చాటుతాయి. వారి త్యాగాలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, సమాజ సేవ కోసం చేసిన కృషి, వారి బంధానికి గుర్తుగా నిలుస్తాయి. మొన్నటి వరకు షర్మిల, ప్రస్తుతం కల్వకుంట్ల కవిత రాజకీయ వారసత్వం కోసం అంతర్గత విషయాలను బయట పెడుతున్నారు. పార్టీలో చిచ్చుర పడుతున్నారు. అయితే వారసత్వ రాజకీయాలపై తరచూ విమర్శలు వచ్చినప్పటికీ, రాహుల్, ప్రియాంకా తమ నాయకత్వంతో ఆ విమర్శలను తిప్పికొడుతున్నారు. అధికార దాహం కంటే, పార్టీ లక్ష్యాలను సమాజ సేవను ప్రాధాన్యతగా భావించే వీరి వైఖరి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తుంది. ప్రియాంకా ఉత్తర ప్రదేశ్‌లో మహిళా సాధికారత కోసం "లడ్కీ హూఁ, లడ్ సక్తీ హూఁ" ప్రచారం, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా సామాజిక సామరస్యం కోసం చేసిన కృషి వీరి నీతి ఆధారిత రాజకీయాలకు నిదర్శనం.



## ప్రధాని మోదీ దేశ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు

న్యూఢిల్లీ

ఇటీవల పాకిస్తాన్‌తో నాలుగు రోజుల పాటు జరిగిన యుద్ధంలో భాగంగా ఆపరేషన్ సిందూర్‌లో భారత్ సైతం ఫైటర్ జెట్స్‌ను కోల్పోయిందంటూ సీడీఎస్ అనిల్ చౌహాన్ వ్యాఖ్యల అనంతరం కాంగ్రెస్ తన మాటల యుద్ధాన్ని ముమ్మరం చేసింది. ఇప్పటివరకూ ఎన్ని ఫైటర్ జెట్స్ కోల్పోయాయో చెప్పాలంటూ డిమాండ్ చేస్తూ వస్తున్న కాంగ్రెస్.. సీడీఎస్ వ్యాఖ్యల అనంతరం తన స్వరాన్ని మరింత పెంచింది. సీడీఎస్ వ్యాఖ్యలను కోడ్ చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ ప్రెసిడెంట్, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే ధ్వజమెత్తారు. ఆపరేషన్ సిందూర్ పూర్తయిన వెంటనే తాము ప్రత్యేక పార్లమెంట్ సెషన్ ఏర్పాటు చేసి ఆ యుద్ధం వివరాలను ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేస్తే, మోదీ మాత్రం అలా చేయకుండా ఆపరేషన్ సిందూర్ సక్సెస్ ను మాత్రమే బహిరంగ సభల్లో చెప్పుకొస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించే యత్నం చేస్తున్నారని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి చాలా విషయాలను మాట్లాడిల్సి ఉందని, ఇందులో ట్రంప్ ట్వీట్ పై కూడా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసమే తాము ప్రత్యేక పార్లమెంట్ సెషన్ కోసం పట్టుబట్టామని, అది కేంద్ర ప్రభుత్వం చేయలేదంటూ మండిపడ్డారు. యుద్ధంలో చోటు చేసుకున్న పరిణామాలను ప్రజలకు వివరించి దాని ముసుగు తొలగించాలని, ఇప్పటికైనా పార్లమెంట్ సెషన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు మల్లిఖార్జున ఖర్గే. 1999లో కార్గిల్ వార్ సమయంలో అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలో ఒక స్వతంత్ర కమిటీని సమీక్ష కోసం ఏర్పాటు చేశారని, ఇప్పుడు అదే తరహాలో ఒక స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు.

## జీఎస్టీ నమ్మకమే ముఖ్యం

జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అవినీతి జరుగుతోందంటూ నెట్టింట ఓ పోస్ట్ బాగా వైరల్ అవుతోంది. జీఎస్టీ నంబర్ పొందడం కోసం అవినీతికి పాల్పడబోతున్నానంటూ లింక్డ్‌ఇన్ సైట్‌లో ఒక వ్యక్తి చేసిన పోస్ట్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా స్పందించారు. ట్విట్టర్ వేదికగా రియాక్ట్ అయిన ఆమె.. ప్రజల సమస్యల మీద వెంటనే స్పందించాలని అధికారులకు సూచించారు. పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు వాళ్ల నమ్మకాన్ని గెలుచుకోవడమే తమకు చాలా ముఖ్యమని ఆమె తెలిపారు. ఈ వ్యవహారంపై క్షేత్రస్థాయి సిబ్బంది తక్షణమే స్పందించాలని, పారదర్శకంగా వ్యవహరించాలని ఆమె ఆదేశించారు.

**అసలేం జరిగిందంటే..**

జీఎస్టీ రిజిస్ట్రేషన్ గురించి వినోద్ గుప్తా అనే ఒక వ్యక్తి లింక్డ్‌ఇన్‌లో ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. జీఎస్టీ నంబర్ కోసం దరఖాస్తు చేశానని, 20 రోజులు దాటినా నంబర్ రాలేదన్నాడు. దీంతో జీఎస్టీ నంబర్ కోసం లంచం ఇవ్వనున్నట్లు ఆ పోస్ట్‌లో అతడు రాసుకొచ్చాడు. దీంతో పలువురు టాక్స్ నిపుణులు ఈ పోస్ట్ స్క్రీన్ షాట్‌ను కోట్ చేసి సీబీఐసీకి ట్యాగ్ చేశారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అవినీతి గురించి తెలియడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ఈ అవినీతిని అంతమొందించాలని కోరారు.

**వాస్తవాలు తెలుసుకోండి..**

జీఎస్టీ రిజిస్ట్రేషన్‌లో అవినీతి వ్యవహారం నెట్టింట హల్‌చల్ చేయడంతో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ రియాక్ట్ అయ్యారు. సత్వరమే స్పందించాలని అధికారులకు ఆమె సూచించారు. కాగా, వినోద్ గుప్తా దరఖాస్తు మే 26న ఫైల్ చేశారని సీబీఐసీ తెలిపింది. రెంట్ అగ్రిమెంట్ మీద సంతకం చేసిన వ్యక్తికి సంబంధించిన వివరాలు సమగ్రంగా లేకపోవడంతోనే దరఖాస్తు ఇంకా పెండింగ్ లో ఉందని స్పష్టం చేసింది. పెండింగ్ వివరాలు అందజేస్తే జీఎస్టీ నంబర్ ప్రక్రియను అధికారులు త్వరగా పూర్తి చేస్తారని కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు క్లారిటీ ఇచ్చింది. నిజానిజాలు తెలుసుకోకుండా అసత్యాలు ప్రచారం చేయొద్దని పేర్కొంది.

## మన ఫైటర్ జెట్స్‌ను కోల్పోయాం

న్యూఢిల్లీ

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. నేరుగా పాక్ లో కి దూసుకుపోయి మరీ ఉగ్రస్థావరాలను, పలు పాకిస్తాన్ ఎయిర్ బేస్ లను భారత్ నేలమట్టం చేసింది. దీన్ని తిప్పికొట్టాలని పాక్ ప్రయత్నించినా ఆపరేషన్ సిందూర్ విధ్వంసాన్ని ఆపడం వారి వల్ల కాలేదు. ఆపరేషన్ సిందూర్ తో పాక్ రక్షణ వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమయ్యిందనే నిజాన్ని కూడా ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సైతం ధృవీకరించారు. ఇదిలా ఉంటే, పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందనే వాదన ఇప్పుడు తెరపైకి వచ్చింది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ దీన్ని లేవనెత్తింది. భారత్ రాఫెల్ యుద్ధ విమానాలను కోల్పోయిందా.. లేదా చెప్పాలంటూ కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. దీనిపై కేంద్రం ఏమీ క్లారిటీ ఇవ్వకపోయినా, భారత బలగాల సీడీఎస్(చీఫ్ ఆఫ్ ది డిఫెన్స్ స్టాఫ్) అనిల్ చౌహాన్ ఎట్టకేలకు తొలిసారి స్పందిస్తూ.. 'అవును.. పాక్ తో జరిగిన యుద్ధంలో భారత్ ఫైటర్ జెట్స్ ను కోల్పోయిన మాట వాస్తవమే. యుద్ధం అన్నాక కొన్ని ఇలా జరుగుతూనే ఉంటాయి. మనం ఎన్ని కోల్పోయాం అనేది ప్రశ్న కాదు.. ఎందుకు కోల్పోయాం అనేది మాత్రమే సమీక్షించుకోవాలి. అయితే పాకిస్తాన్ చెప్పినట్లు ఆరు ఫైటర్ జెట్స్ ను మనం కోల్పోలేదు. అందులో వాస్తవం లేదు' అని స్పష్టం చేశారు. సింగపూర్ లోని బ్లూమ్ బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు అనిల్ చౌహాన్. అయితే కోల్పోయిన ఫైటర్ జెట్స్ ఏమిటనేది మాత్రం చెప్పలేదు. అదే సమయంలో ఎన్ని ఫైటర్ జెట్స్ కోల్పోయమనేది కూడా చెప్పలేదు. అది ప్రస్తుతం అప్రస్తుతం అన్న రీతిలోనే ఆయన సమాధానం చెప్పారు. ఇక్కడ సంఖ్య అనేది ముఖ్యం కాదంటూ బదులిచ్చారాయన.

## కాంగ్రెస్‌తోనే అడవి బిడ్డలకు ఆత్మగౌరవం

కొత్తగూడెం


గిరిజనుల ఆత్మగౌరవం, సమ సమాజ స్థాపన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్ల భారాస పాలనలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులనూ ఖర్చు చేయలేదని విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కిన్నెరసానిలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళనం, శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "ప్రజా ప్రభుత్వంలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు తు.చ. తప్పకుండా ఖర్చు చేస్తున్నాం. ఇప్పటికే రూ.17,169 కోట్లు కేటాయించాం. గతంలో ఖర్చు చేయని రూ.1,296 కోట్లను క్యారీ ఫార్వర్డ్ చేశాం. రాజీవ్ యువ వికాసం పథకంలో గిరిజనులకు ప్రత్యేకంగా రూ.1,000 కోట్లు కేటాయిస్తున్నాం. ఇది దేశ చరిత్రలో రికార్డుగా నిలుస్తుంది. భూమిలేని ఎస్టీలకు 6.70లక్షల ఎకరాలను గతంలో కాంగ్రెస్ సర్కారు పంపిణీ చేస్తే భారాస ప్రభుత్వం వాటిని దున్నుకోనీయకుండా అడ్డుకుంది. గిరిజనుల భూములకు సాగు నీరందించేందుకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని ప్రారంభించాం. ఇందుకోసం రూ.12,500 కోట్లు కేటాయించాం" అని వివరించారు.

**భారాస హయాంలో గిరిజనులకు అన్యాయం: మంత్రి పొంగులేటి**

నాటి ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో సుమారు 25లక్షల ఎకరాల ఎసైన్డ్ భూములను గిరిజనులకు పంపిణీ చేస్తే..భారాస హయాంలో ఆ పార్టీ నాయకులు ఆ భూములను పక్కదోవ పట్టించారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. గిరిజనుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. అంతకుముందు కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల ఆవరణలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి శ్రమదానం చేశారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు. తెలంగాణలో 90సీట్లతో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల నాటికి భారాస కనుమరుగవుతుందని తెలిపారు. గిరిజనులకు పీసీసీ కార్యవర్గంలో సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

# విలక్షణ రాజకీయ నాయకుడు నీలం సంజీవరెడ్డి

నీలం సంజీవరెడ్డి విలక్షణ నాయకులు. భారత దివంగత రాష్ట్రపతి సంజీవరెడ్డి రాజకీయ జీవితం అనేక ఒడిదుడుకుల తో కూడుకున్నది. విజయాలు, అపజయాలు, త్యాగాలు, సాహసోపేత నిర్ణయాలు, రాజకీయపు ఎత్తుగడలతో కూడిన రాజకీయ జీవితం ఆయనది. 1940 ల నుండి 1970ల వరకు మూడు దశాబ్దాల రాష్ట్ర, దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన ప్రతి ముఖ్య సంఘటనతోను ఆయనకు ప్రత్యేక, ప్రత్యక్ష, సంబంధాలు, ప్రమేయాలు ఉన్నాయి. భారత రాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అరుదైన రికార్డు రాష్ట్రపతి సంజీవరెడ్డికే దక్కింది. లోక సభాపతిగా ఎన్నిక కాగానే, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన మొదటి లోక్‌సభ సభాపతి, సంజీవరెడ్డి కావడం విశేషం. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి అధికారపక్ష – ప్రతిపక్షం మధ్య సమన్వయ సాధనకు కృషి చేసి, స్పీకర్ పదవికే వన్నె తెచ్చిన ఆదర్శ నేత నీలం.లోక్‌సభ సభాపతిగా రెండు సార్లు ఎన్నికై, రెండుసార్లూ రాష్ట్రపతిగా పోటీ చేసేందుకై రాజీనామా చేసిన చరిత్ర ఆయనకు ఉంది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు, ఆ తరువాతి రాజకీయ చరిత్రలతో సంజీవరెడ్డి పాత్ర విస్మరించ రానిది. నీలం సంజీవరెడ్డి (మే 19, 1913 – జూన్ 1, 1996) భారత రాష్ట్రపతి గా, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, లోక్‌సభ సభాపతిగా, ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, సంయుక్త మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా, అఖిల భారత కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడిగా వివిధ పదవులను అలంకరించి, ప్రజల మన్ననలను పొందిన సుదీర్ఘ రాజకీయ అనుభవ శాలి సంజీవ రెడ్డి. అనంతపురం జిల్లా, ఇల్లూరు గ్రామంలో 1913, మే 18 న రైతుబిడ్డగా సంజీవరెడ్డి జన్మించారు. మద్రాసు దివ్యజ్ఞాన సమాజం పాఠశాల లోను, అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోను చదువుకున్నారు. 1929 లోనే మహాత్మా గాంధీ స్ఫూర్తితో చదువును పక్కనపెట్టి రాజకీయాల్లో చేరి స్వాతంత్ర్య పోరాటం వైపు దృష్టి సారించారు. 1937లో ఆంధ్ర ప్రాంతీయ కాంగ్రెసు కమిటీకి కార్యదర్శిగా ఎన్నికై దాదాపు పదేళ్ళపాటు ఆ పదవిలో కొనసాగారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు.1940, 1945 ల మధ్య ఎక్కువకాలం అతను జైలులో ఉన్నారు. 1946లో మద్రాసు శాసనసభకు, తర్వాత 1947లో రాజ్యాంగ నిర్మాణ సంఘమైన రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. 1949 నుండి 1951 వరకు మద్రాసు రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసారు. 1951 లో ఆంధ్ర ప్రాంత కాంగ్రెసు పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు మంత్రిపదవికి రాజీనామా చేసారు. 1951లో ఆంధ్ర ప్రాంత కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎన్.జి.రంగాతో పోటీ పడ్డారు. ప్రకాశం పంతులు మద్దతు ఉన్నా, రంగాను ఆ ఎన్నికలలో ఓడించారు. ఫలితంగా ఆచార్య రంగా, ప్రకాశం కాంగ్రెసును వదిలి వెళ్ళారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు సంయుక్త మద్రాసు



రాష్ట్ర శాసనసభ సభ్యుల నుండి కొత్త రాష్ట్ర కాంగ్రెసు శాసనసభా పక్ష నాయకుణ్ణి ఎన్నుకునే సమయంలో సంజీవరెడ్డి పోటీలేకుండా ఎన్నికయ్యారు. ముఖ్యమంత్రి పదవి తథ్యమైనా, అప్పటి రాజకీయాల ఫలితంగా తాను తప్పుకుని టంగుటూరి ప్రకాశం పంతులుకు నాయకత్వం అప్పగించి, ఉప ముఖ్యమంత్రి అయ్యారు. మళ్ళీ 1955లో రాజకీయాల ఫలితంగానే ముఖ్యమంత్రి అయ్యే అవకాశాన్ని వదులుకున్నారు. అప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చెయ్యడానికి ఎన్.జి.రంగా నాయకత్వం లోని కృషికార్ లోక్ పార్టీ మద్దతు కాంగ్రెసుకు అవసరమైంది. అయితే బెజవాడ గోపాలరెడ్డి ముఖ్యమంత్రి అయితేనే తాము మద్దతు ఇస్తామని రంగా ప్రకటించడంతో తాను తప్పుకుని మళ్ళీ ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ అవతరణలో సంజీవరెడ్డిది ప్రముఖపాత్ర. రాష్ట్ర స్థాపనలో ప్రధాన, నిర్ణాయక ఘట్టమైన పెద్దమనుషుల ఒప్పందంలో ఆంధ్ర తరపున అప్పటి ఆంధ్ర ముఖ్యమంత్రి, బెజవాడ గోపాలరెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డి కూడా పాల్గొని ఒప్పందంపై సంతకం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ అవతరించాక, కాంగ్రెసు శాసనసభాపక్ష నాయకుడిగా బెజవాడ గోపాలరెడ్డిని ఓడించి, తాను ముఖ్యమంత్రి అయ్యారు. అల్లూరి సత్యనారాయణ రాజును రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష పదవి పోటికి నిలబెట్టి, రంగాను ఓడించారు. 1960లో అఖిల భారత కాంగ్రెసు అధ్యక్ష పదవికి తాను ఎన్నికవడంతో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసారు. అలా కాంగ్రెసు అధ్యక్షుడిగా రెండేళ్ళు పనిచేసి, మళ్ళీ 1962లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. రవాణా సంస్థల జాతీయీకరణ వివాదంలో సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టడంతో 1964 ఫిబ్రవరి 29 న పదవికి రాజీనామా చేసారు. తర్వాత కేంద్ర రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించారు. 1964 జూన్ 9 న లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వంలో ఉక్కు, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. తర్వాత రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1967లో ఇందిరా గాంధీ ప్రభుత్వంలో కూడా కొద్దికాలం మంత్రిగా చేసారు. 1967లో నాలుగవ లోక్‌సభకు హిందూపురం నియోజక వర్గం నుండి ఎన్నికై, లోక్‌సభకు సభాపతిగా కూడా ఎన్నికయ్యారు. సభాపతి నిష్పాక్షికంగా ఉండాలనే ఉద్దేశంతో ఎన్నిక కాగానే, కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా చేసాడు. కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు 1969 జూలై 10న బెంగళూరులో సమావేశం అయి, పార్టీ అధ్యక్షుడు నిజలింగప్ప, ప్రధాని ఇందిర సహా పార్టీలోని పెద్దలు కె. కామరాజ్, మొరార్జీ దేశాయి తదితరుల చర్చల అనంతరం 1969 జూలై 19 న సభాపతి పదవికి రాజీనామా చేసి, రాష్ట్రపతి పదవికి ఇందిరా గాంధీకి ఇష్టం లేకున్నా, కాంగ్రెస్ సీనియర్ నేతల నిర్ణయం మేరకు, ఇందిర నామినేషన్ దాఖలు లు వెంట రాగా, పోటీ చేసారు. “అంతరాత్మ ప్రబోధం” అనే ఇందిర నినాదంతో, కాంగ్రెసు అంతర్గత రాజకీయాల ఫలితంగా మరో తెలుగు వారు – వి.వి.గిరి – చేతిలో కొద్ది తేడాతో ఓడి పోయారు. 1969 ఆగస్టులో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో మొత్తంగా 8,36,337 ఓట్లు నమోదు కాగా, స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన వి.వి. గిరికి 4,20,077 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి నీలం సంజీవరెడ్డికి 4,05,427 ఓట్లు వచ్చాయి. రెండో ప్రాధాన్యత ఓట్లతో వి.వి. గిరి రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. తర్వాత పరిణామాలతో 1969 చివర్లో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోయింది.1975 లో జయప్రకాశ్ నారాయణ్ హైదరాబాదులో జరిపిన పర్యటనతో రాజకీయాల్లో తిరిగి క్రియాశీల రాజకీయాల్లో పాలు పంచుకున్నారు. 1977లో ఎమర్జెన్సీ తరువాత, జనతాపార్టీ ప్రభంజనం... కాంగ్రెసును అధికారం నుండి దూరం చేసి నపుడు, తెలుగు ప్రజలు మాత్రం కాంగ్రెసు వైపే ఉన్నారు, పట్టం కట్టారు. 42 స్థానాలకుగాను, 41ని కాంగ్రెసు గెలుచుకుంది. జనతాపార్టీ గెలిచిన ఒక్క స్థానమూ మాత్రం సంజీవరెడ్డిదే కావడం గమనార్హం. అలా మళ్ళీ లోక్‌సభ సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.1977లో రాష్ట్రపతిగా ఉన్న ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మరణించడంతో నీలం సంజీవరెడ్డిని ఎన్నుకునేందుకు నాటి జనతా పార్టీ నిర్ణయం తీసుకాగా, విపక్షంలో ఉన్న ఇందిరా గాంధీ కూడా సంజీవ రెడ్డికి మద్దతివ్వడంతో సంజీవరెడ్డి ఏకగ్రీవంగా రాష్ట్రపతి పదవికి ఎన్నికయ్యారు. 1982 లో రాష్ట్రపతి పదవి నిర్వహణ పూర్తయ్యాక, రాజకీయాల నుండి శాశ్వతంగా దూరమై, బెంగుళూరులో స్థిరపడగా ,1996 జూన్ 1 న నీలం సంజీవరెడ్డి మరణించారు.

# వీరనారి అహల్యాదేవి హోల్కర్

ప్రస్తుతం మహారాష్ట్రాలో ఉన్న అహల్యానగర్ జిల్లాకు చెందిన చోండీ గ్రామంలో పాటిల్ లేదా చీఫ్ అయిన సుశీల – మంకోజి షిండే దంపతులకు 31 మే 1725న జన్మించింది అహల్యాబాయి. నాటి కాలంలో బాలికలు పాఠశాలకు వెళ్లే వారు కానప్పటికీ తల్లితండ్రుల చొరవతో చదవడం, రాయడం నేర్చుకుంది. నిరాడంబరమైన కుటుంబంలోంచి ఎదిగిన 8 ఏండ్ల అహల్యాబాయి ఆలయ సేవలను, భక్తిని, ప్రవర్తనను గమనించిన మాల్వా ప్రాంత సైనిక కమాండర్ మల్హార్ రావు వెంటనే తన 10 ఏండ్ల కుమారుడు ఖండేరావుకు తగిన వధువుగా ఎంపిక చేసుకొని వివాహం జరిపించారు. 1745లో ఆ యువ జంటకు మలే రావు అనే కుమారుడు, 1748లో ముక్తాబాయి అనే కూతురు జన్మించారు. 1754లో కుంబేర్ ముట్టడి సమయంలో జరిగిన ఫిరంగుల కాల్పుల్లో ఖండేరావు మరణించగా నాటి ఆచారం ప్రకారం సతీ సజీవ దమనం చేసుకోవడానికి సిద్ధపడిన అహల్యాబాయిని మామ గారైన మల్హార్‌రావు ఒప్పించి తన కోడలును కాపాడారు. విధవరాలైన అహల్యాబాయికి రాజ నీతి, రాజ్య పాలన, యుద్ధ నైపుణ్యాలు, ప్రజా సంక్షేమాల్లో శిక్షణ ఇవ్వడంతో ఆమె రాజ్య వ్యవహారాలను చక్కగా చూసుకోవడం జరిగింది. 1766లో మామ గారైన మల్హార్ రావు మరణించడంతో తన కుమారుడు మలేరావు రాజ్య బాధ్యతలను తీసుకోవడం, మానసిక అనారోగ్యంతో తన కుమారుడు మరణించడంతో దెబ్బ మీద దెబ్బ పడినట్లు అహల్యాబాయిని సమస్యలు వెంటాడాయి. నాడు స్త్రీల రాజ్య పాలనకు అనర్హులుగా పరిగణించాడే వారు. కాని అహల్యాబాయి శక్తి, యుక్తి, పాలనా పటిమ, ప్రవృత్తి లాంటి పలు సామర్థ్యాన్ని గుర్తించిన నాటి మరాఠా ముఖ్యులు ఆమె సింహాసనం స్వీకరించడానికి అంగీకారం తెలిపారు.

అహల్యాబాయి మహారాణిగా పదవి చేపట్టిన తర్వాత తన సైన్యాన్ని ఆధునీకరిస్తూ బలోపేతం చేయడం, దౌత్య సంబంధాలను పటిష్ట పరచడం, పరిపాలనలో తనదైన ముద్రను చూపడంతో పాటు నిర్మాణ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇచ్చేది. ఆమె సమర్థవంతమైన పాలనలో ప్రజలు శాంతి, స్థిరత్వం, పురోగతి, ఆధ్యాత్మిక వికాసం లాంటి అంశాలను రుచి చూడగలిగారు. ప్రజలతో మమేకం అవుతూ వారి యోగక్షేమాలు చూసుకుంటూ రామరాజ్యా స్థాపన చేసిన అహల్యాబాయి మహారాణి నాటి ప్రజల ఆరాధ్య దైవంగా మారిపోయారు. నాడు మహిళలు పాటించే పర్దా లేదా స్త్రీల ఏకాంతవాసం ఆచారాన్ని పాటించకుండా ప్రజలతో నేరుగా ప్రత్యక్ష సంబంధాలను కలిగి ఉండేది. వివాదాల పరిష్కారం



కోసం కోర్టులను కూడా స్థాపించడా అహల్యాబాయి రాణికి మాత్రమే ప్రత్యేకం. యుద్ధ భూమిలో తన సామర్థ్యాన్ని ప్రదర్శించిన ఒక సామాన్య వ్యక్తికి తన కూతురును ఇచ్చి వివాహం జరిపించడం అహల్యాబాయి దార్శనికతకే నిదర్శనం. మహారాణిగా అహల్యాబాయి అనేక కోటలు, రోడ్లు, బావులు,వధర్మశాలలు, హిందూ దేవాలయాలు విశ్రాంతి గృహాలను నిర్మించడంతో పాటు నర్మదలా నది ఒడ్డున తన రాజధానిగా మహేశ్వర్(శివుని నివాసం)ను (నేటి మధ్యప్రదేశ్) నిర్ణయించింది. అనేక మంది కళాకారులు, శిల్పులకు ఉపాధి కల్పించడమా కాకుండా వారణాసి, ఘృష్ణేశ్వర్, త్రంబక్, గయా, పుష్కర్, ద్వారక, ఉజ్జయిని, రామేశ్వరం, అయోధ్య, హరిద్వార్, మథుర, శ్రీశైలం, బృందావన్, నాథద్వారా, బద్రీనాథ్, కేగార్నాథ్ లాంటి పలు ఆలయాలను పునర్నిర్మించడం జరిగింది. శివుడికి నివాళిగా దేశవ్యాప్తంగా జ్యోతిర్లింగాలను పునరుత్థానం చేసింది. మొగుల్ చక్రవర్తి ఔరంగాజేబు కాశీ ఆలయాన్ని నాశనం చేసిన శతాబ్దం తర్వాత, ఆమె 1780లో కాశీ ఆలయాన్ని పునర్నిర్మించింది. మహేశ్వర్‌లో వస్త్ర పరిశ్రమను సహితం స్థాపించడం జరిగింది. 13 ఆగష్టు 1795న అహల్యాబాయి హోల్కర్ మహారాణి మరణించడంతో మల్హార్ రావు దత్తపుత్రుడు తుకోజీ రావు సింహాసనం అధిష్టించిన రెండు ఏండ్ల తర్వాత తన కుమారుడు జస్వంత్ రావుకు సింహాసనం వదులుకున్నారు. 1804లో బ్రిటీష్ వారితో యుద్ధంలో ఓడిపోయినా చివరి హోల్కర్ పాలకుడిగా మిగిలి పోయారు. మహారాణి అహల్యాబాయి హోల్కర్ బహుముఖ ప్రజ్ఞకు గుర్తుగా ఇండోర్ విమానాశ్రయానికి అహల్యాబాయిన హోల్కర్ విమానాశ్రయంగా, ఇండోర్‌లోని విశ్వవిద్యాలయా నికి దేవి అహల్యాబాయి యూనివర్సిటీగా, సోలాపూర్‌లోని విశ్వవిద్యాలయానికి పుణ్యశ్లోక్ అహల్యాదేవి హోల్కర్ యూని వర్సిటీగా పేరు పెట్టడం జరిగింది. పాలనలో దాతృత్వం, సా మాజిక సంస్కరణలు, కళలు, సంస్కృతికి మద్దతుగా నిలిచిన అహల్యాబాయి నేటి ఇండోర్ నగర అభివృద్ధికి నాడే పటిష్ట బీజాలు నాటారు. వితంతువులకు ఆస్తి హక్కు, మహిళాసాధి కారతలకు పెద్ద పీట వేశారు. రాజమాతో అహల్యాదేవి హేల్కర్‌గా ప్రసిద్ధి గాంచి భారత స్వాతంత్ర్యానికి ముందు అత్యంత శక్తివంతమైన మహిళగా రుజువు చేసుకున్నారు. తత్వవేత్త రాణిగా, సమర్థురాలైన పాలకురాలిగా కీర్తించాడిన అహల్యాబాయి భక్తురాలిగా, ధైర్యం కలిగిన నాయకురాలిగా కీర్తించబడ్డారు. ఆమె విలక్షణ సుపరిపాలన, సామాజిక సంస్కరణలు, సైనిక విజయాలను విస్మరించిన నాటి పాలకులు చరిత్ర పుస్తకాల్లో అహల్యాబాయి హోల్కర్ ప్రస్తావనలు చాలా తక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. అహల్యాబాయి 300వ జన్మదినోత్సవాల సందర్భంగా నేటి యువత, ముఖ్యంగా యువతులు ఆమె జీవిత చరిత్రను ఆకళింపు చేసుకొని ఆమె చూపిన బాటలో పయనించాలనా కోరుకుందాం.

# అచేతనంగా ఐక్యరాజ్యసమితి

డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత, ఆయన విధానాలు ఐక్యరాజ్యసమితి (యుఎన్) దాని భద్రతా మండలి, ఇతర సంస్థలు గణనీయంగా బలహీనపడినాయి. ఉక్రెయిన్– రష్యా యుద్ధం, ఇజ్రాయెల్ – గాజా (పాలస్తీనా) సంఘర్షణ లు మానవ హక్కుల ఉల్లంఘనలు, మానవ జాతి హననం వైపు దారితీస్తున్నాయి. ఈ యుద్ధాలు అమెరికా నుండి ప్రత్యక్ష, పరోక్ష ఆర్థిక, ఆయుధ సహాయంతో సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. ప్రపంచంలో ఉగ్రవాదులకు నిలయాలుగా ఉన్న పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్ మొదలైన దేశాల్లో వారిని పెంచి పోషించింది అమెరికానే. వారికి ఆర్థిక సహాయం చేసింది, ఆయుధాలు సమకూర్చిందీ, సైనిక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించిందీ అమెరికానే. ఈ సంఘర్షణలలో వేలాది సైనికులు, సామాన్య పౌరులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు మరణిస్తున్నారు. గాజాలో ప్రజలు ఆకలి మంటలతో అల్లాడుతున్నారు, గాయాలతో సతమతమవుతున్నారు. ఇజ్రాయెల్ బాంబులతో వైమానిక దాడులు, అక్కడ ప్రజలకు తాగటానికి నీరు, తినటానికి ఆహారం, గాయాలకు, రోగాలకు ఔషధాలు అందకుండా చేస్తుంది. వారికి నిలువనీడ లేకుండాపోయింది. ప్రాణభయంతో వృద్ధులు, స్త్రీలు, పిసిపిల్లలతో పడుతూ, లేస్తూ పరుగులు పెడుతున్నారు. స్కూళ్లు, వైద్యశాలలు, ప్రార్థనా మందిరాలు ఇజ్రాయెల్ బాంబులతో ధ్వంసమయ్యాయి. ఈ ఇజ్రాయెల్ క్రూరత్వం వెనుక అండదండలు అందించేది అమెరికానే. ప్రపంచ దేశాలు మానవత్వం మరచి ఈ రెండు దేశాలను ఎదిరించలేక చేతులుకట్టుకుని, చేవచచ్చి చోద్యం చూస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి, ఇతర సభ్యదేశాల నుండి వచ్చే వైద్య సహాయాన్ని, ఆహారాన్ని ఇజ్రాయెల్ సైన్యం రాక్షసత్వం తో అడ్డుకుంటోంది. ఈ పరిస్థితులు ప్రపంచ శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీస్తున్నాయి. ట్రంప్ రెండవ పర్యాయంలో అమెరికా ఐక్యరాజ్య సమితి నుండి దూరమై, దాని నిధులను గణనీయంగా తగ్గించింది. 2025 ఫిబ్రవరిలో ట్రంప్ పరిపాలన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి (యుఎన్‌హెచ్ఆర్‌సి) నుండి ఉపసంహరించుకుని, పాలస్తీనా శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి రిలీఫ్ అండ్ వర్క్ ఏజెన్సీ (యుఎన్ఆర్‌డబ్ల్యుఎ) నిధులను నిలిపివేసింది. అమెరికా, ఐక్యరాజ్యసమితి బడ్జెట్‌లో దాదాపు 25 శాతం వాటాను సమకూర్చే ప్రధాన దాతగా, ఈ నిధుల కోతలు యుఎన్ మానవతా కార్యక్రమాలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఉదాహరణకు, యుఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ మయన్మార్‌లో సహాయాన్ని తగ్గించవలసి వచ్చింది. భద్రతా మండలిలో అమెరికా వీటో అధికారాన్ని ఉపయోగించి, గాజాలో మానవతా కోణంలో యుద్ధ విరామం కోసం ఉద్దేశించిన ప్రతిపాదనలను అడ్డుకుంది. 2023 అక్టోబర్‌లో బ్రెజిల్ ప్రతిపాదించిన ఒక తీర్మానం, గాజాలో మానవతా సహాయానికి అవసరమైన విరామం కోసం పిలుపునిచ్చినప్పటికీ అమెరికా వీటో కారణంగా విఫలమైంది. ఈ చర్యలు ఐక్యరాష్ట్రాల సంస్థ శాంతి స్థాపన లక్ష్యాలను అమలు చేయడంలో విఫలమవడానికి దోహదపడ్డాయి. ఇప్పుడు అమెరికా నిధులు మంజూరు చేయకపోవడంతో ఐక్యరాజ్యసమితి నిర్వీర్యం అయింది. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు ఏకగ్రీవంగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై యుద్ధం పేరుతో పసిబిడ్డలతో సహా మానవ మారణకాండను కొనసాగిస్తున్నందుకు అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అయినా తన వీటో పవర్‌తో అడ్డుకుంటుంది. ఉక్రెయిన్– రష్యా యుద్ధంలో ట్రంప్ పరిపాలన ఉక్రెయిన్‌కు సైనిక సహాయాన్ని నిలిపివేసి రష్యాతో శాంతి చర్చలను ప్రోత్సహించింది. 2025 ఫిబ్రవరిలో అమెరికా రష్యాతో రియాద్‌లో చర్చలు జరిపింది, ఉక్రెయిన్‌ను ప్రక్కన పెట్టి. ఈ చర్యలు ఉక్రెయిన్ భూభాగ సార్వభౌమత్వాన్ని రాజీచేసే అవకాశం ఉందని విమర్శలు వచ్చాయి. యుద్ధం కారణంగా ఐరోపాలో రక్షణ ఖర్చులు పెరిగాయి. నాటో భవిష్యత్తు అనిశ్చితంగా మారింది. ఈ యుద్ధం ప్రపంచ ఆర్థిక స్థిరత్వాన్ని, శక్తి సరఫరా ను, ఆహార భద్రతను దెబ్బతీసింది. గాజా సంఘర్షణలో, ట్రంప్ విధానాలు ఇజ్రాయెల్‌కు అనుకూలంగా, పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా ఉన్నాయి. 2025 ఫిబ్రవరిలో, ట్రంప్ గాజాను ‘మధ్యధరా రివియెరా’గా మార్చడానికి పాలస్తీనియన్లను ఈజిప్ట్, జోర్డాన్‌కు బలవంతంగా తరలించాలని ప్రతిపాదించాడు. దీనిని ఐక్యరాజ్యసమితి సంస్థ జాతి శుద్ధీకరణగా ఖండించింది. ఈ ప్రతిపాదన అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే కాక, ఈజిప్ట్, జోర్డాన్‌తో ఇజ్రాయెల్ శాంతి ఒప్పందాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. గాజాలో 47,552మంది పౌరులు మరణించారు. 111,629 మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్ కక్షకట్టి బాంబు దాడులు చేస్తూనే ఉంది, ఎవరు హితబోధ చేసినా వినే పరిస్థితిలో లేదు. ఈ యుద్ధాలు పర్యావరణ విధ్వంసాన్ని కలిగించాయి. గాజాలో 69 శాతం భవనాలు ధ్వంసమయ్యాయి. 92 శాతం గృహాలు, 88 శాతం పాఠశాలలు నాశనమయ్యాయి. బాంబు దాడులు, అలాగే ఇంధన వినియోగం వాయు కాలుష్యాన్ని పెంచాయి. ఉక్రెయిన్ యుద్ధం శక్తి సరఫరా గొలుసులను అడ్డుకుంది, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని పెంచింది, ఇది వాతావరణ మార్పులను తీవ్రతరం చేసింది. ట్రంప్ విధానాలు ఐక్యరాష్ట్రాల సంస్థను బలహీనపరిచి, ప్రపంచ శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీశాయి. అమెరికా ఏకపక్ష చర్యలు, నిధుల కోతలు, ఇజ్రాయెల్‌కు అనుకూల వైఖరి సంఘర్షణలను మరింత తీవ్రతరం చేశాయి. ఐక్యరాష్ట్రాల సంస్థ ఆదర్శాలు, లక్ష్యాలు అమలుకు నోచుకోవడం లేదు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి, సభ్యదేశాలు సమష్టిగా బాధ్యత తీసుకొని, అంతర్జాతీయ చట్టాలను గౌరవించే విధంగా శాంతి చర్చలను ప్రోత్సహించాలి. ప్రపంచ శాంతికోసం ఐక్యరాష్ట్రాల సంస్థ బలోపేతం కావాలి. లేకపోతే మానవతా సంక్షోభాలు మరింత తీవ్రమవుతాయి.

# జూన్ 2న టీజేఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్**

**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ జన సమితి జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకుందాం చేయాలని పార్టీ శ్రేణులకు జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ పిలుపునిచ్చారు. త్యాగాల పునాదుల మీద సబ్బండ వర్గాలు ఏకమై నాటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు వంచి సాధించుకున్న తెలంగాణను గత పదేళ్లుగా టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కాకుండా దొరికిన కాడికి ప్రభుత్వ సంపదను దోచేసి అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ సమైక్యవాదుల కంటే ఉద్యమకారుల పట్ల కడు దుర్మార్గంగా వ్యవహరించిండు కేసీఆర్ పాలన వల్ల అభివృద్ధి కుంటుపడి అప్పులు ఇప్పటికుప్పడిగా చేసి చేతికి అంది వరకు సంపదను దండుకొని ప్రస్తుత కాంగ్రెస్ పాలనను కించపరచడం తులనాడే విధంగా కేసీఆర్ కుటుంబ సభ్యులు ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతున్న కాంగ్రెస్ పాలనను వంచనకు గురి చేసి తులనాడుతున్నారు ప్రొఫెసర్ కోదండరాం సారథ్యంలో నాడు ఏర్పడ్డ టీజేఏసీ నేతృత్వంలో కలిసొచ్చే పార్టీలను మరియు ప్రజా సంఘాలను కలుపుకొని తెలంగాణను సాధించుకుంటే కేసిఆర్ చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణను తాను ఒక్కడే సాధించానని పెడబొబ్బలు పెడుతూ ఉద్యమకారులను కించపరుస్తున్నాడు తెలంగాణ వాదులారా ఉద్యమకారులారా



జూన్ 2 న తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఆవిర్భావ దినోత్సవాన్ని టీజేఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో (ఖానాపురం హవేలీ ప్రశాంతి నగర్ రోడ్ నెంబర్ 17)ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఖమ్మం నగర బాద్యులు షేక్ మహబూబ్ పాషా కొరకొప్పు డేవిడ్ పాల్గొన్నారు.

# లింక్ రోడ్లు వేయాలని యువకులు పాదయాత్ర





మా గ్రామాన్ని పట్టించుకొనే నాయకులు కరువయ్యారు
దీక్ష తో గుజ్జ గ్రామ యువకులు పాదయాత్ర

**సంస్థాన్ నారాయణపుర్, మే 31( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని గుజ్జ గ్రామం నుండి చల్మెడ, ఏపూరు, లింగ వారి గూడెం, కోతులాపురం ఇతర గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ గుంతలు మయంగా మారి గందరగోళం ఏర్పడింది. గత ప్రభుత్వాలు హామీలు ఇచ్చి గాలికి వదిలేసిన పరిస్థితి నెలకొందని గుజ్జ గ్రామంలోని యువకులు దీక్ష చేపట్టి అనంతరం అన్ని గ్రామాల వరకు పాదయాత్ర చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గతంలో మాజీ ఎమ్మెల్యే కు వినతి పత్రాలు కూడా అందజేయడంతో హామీ ఇచ్చి గాలికొదిలేశారు. మా గ్రామాన్ని పట్టించుకునే నాయకులు కూడా కరువయ్యారు అయినా ఇప్పటివరకు రోడ్ల మరమత్తులు కూడా జరగలేదని వాపోయారు. రోడ్ల నిర్మాణం చేపట్టి పల్లెలకు వెళ్లే రహదారులను మరమ్మతులు చేసి మునుగోడు ప్రాంతంలో ఉన్న చిన్న చిన్న గ్రామాల అభివృద్ధికి ఇప్పుడున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి స్పందించి తక్షణమే మా గ్రామాల్లో ఉన్న సమస్యలు రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలిజాల శ్రీను, చిన్నం ప్రశాంత్ కుమార్, బొద్దుల సాంబశివరావు, పగిళ్ల శ్రీకాంత్, ఏనుగుల బాబు, చిన్నం రాజీవ్, పడసనబోయిన శంకర్, బంగారు వేణు,శ్రీపతి సమరసింహారెడ్డి, పోలోజు ప్రకాష్, వెలిజాల శ్రీకాంత్, పరసనబోయిన లింగస్వామి, దోటి సీతారాం, గోపరాజు మని, వెలిజాల మహేష్, పోలోజు శివ తదితరులు పాల్గొన్నారు

# మణికొండలో ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ నేతల మమేకం





**గండి పేట్ : సూర్య ప్రతినిధి** గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమం కింద బీఆర్ఎస్ మణికొండ మునిసిపాలిటీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు శనివారం పైప్ లైన్ రోడ్, సుందర్ గార్డెన్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను సేకరించారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి బలమైన స్పందన లభించింది. ప్రధానంగా మరుగుదొడ్ల కొరత, అవాస యోచనలతో పాటు పెరిగిన ఇంటి పన్నుపై అసంతృప్తి వ్యక్తమైంది. జనాభా పెరుగుతున్నప్పటికీ తగిన సంఖ్యలో మరుగుదొడ్లు లేకపోవడంతో, షిర్డీ సాయి నగర్ రోడ్ నం.1 వీధిని మూత్ర విసర్జనకు వినియోగిస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీధికి 'మూత్ర విసర్జన వీధి' అనే బోర్డు పెడితేనే మంచిదని వారు వ్యంగ్యంగా అన్నారు. ఇక, ఇంటి పన్ను విషయంలో నోటీసులు లేకుండా పెంపు జరిగిందని, కనీసం అభ్యంతరాలు చెప్పుకునే అవకాశం కూడా ఇవ్వలేదని వారు ఆరోపించారు. రహదారి భద్రత విషయంలో ఇష్టానుసారంగా వేసిన స్పీడ్ బ్రేకర్ల వల్ల ద్విచక్ర వాహనదారులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సీతారం ధూళిపాళ, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, గోరుకంటి విఠల్, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, సుమనళిని, చెరుకూరి బాలాజీ, భాను చందర్, ఆరిఫ్ మహమ్మద్, షేక్ ఆరిఫ్, యాలాల కిరణ్, బుద్ధోలు బాబు, శ్రీనివాస్ చారి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## విశ్వవిద్యాలయం సీనియర్ అసిస్టెంట్ కె.సీతాలక్ష్మీ పదవీ విరమణ

**గండిపేట్ : సూర్య ప్రతినిధి** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కె.సీతాలక్ష్మీ శనివారం ఉద్యోగ విరమణ పొందారు. రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీతాలక్ష్మీని రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్ విద్యాసాగర్ ఘనంగా సన్మానిఆంచారు. ఆమె చేసిన సేవలను ఉద్యోగులు ఈ సందర్భంగా కొనియాడారు. తన 28 ఏళ్ల ఉద్యోగ జీవితంలో అంకితభావంతో విశ్వవిద్యాలయంలో సేవలు అందించారన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ నిబద్ధతగా కష్టపడి పని చేసే వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, సీతాలక్ష్మీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలను ఆవిష్కరణ

**మర్రిగూడ సూర్యప్రతినిధి**




ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జూన్ ఒకటో తేదీన ఉదయం 8 గంటలకు మర్రిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన పార్టీ కార్యాలయం ప్రారంభించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ తెలియజేశారు అదేవిధంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించుచున్నట్లు చెప్పారు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు

## మందకృష్ణ మాదిగ స్వాగతం పలికేందుకు వరంగల్ తరలివెళ్లిన

ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి
బోయ లింగస్వామి మాదిగ



**భువనగిరి,మే 31( సూర్య ప్రతినిధి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ శ్రీ అవార్డు అందుకోని మొట్ట మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రం వరంగల్ గడ్డ పై అడుగు పెడుతున్నా సందర్భంగా చౌటుప్పల్ మండలం నుండి ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ అధ్వర్యంలో స్వాగతం పలకడం కోసం తరలి వేళ్ళడం జరిగింది. ఈ సందర్బంగా బోయ లింగస్వామి మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ కేవలం వర్గికరణ కోసమే కాకుండా సమాజం కోసం అనేక ఉద్యమాలు చేశారు కనుకేనే వారికి పద్మ శ్రీ అవార్డు రావాడం జరిగింది. ఇది కేవలం మాదిగ జాతికి దక్కిన గౌరవం మే కాదు పిడిత వర్గాలన్ని గర్వపడాల్సిన విషయం అన్నారు.వరంగల్ వెళ్లిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బోడ్డు శ్రవణ్ కూమార్, ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బోయ రాము, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిమకండ్ల శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర మాదిగ లు ఉన్నారు,

## జూన్ 2న బండ్లగూడ జాగీర్‌లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు

**గండి పేట్ : సూర్య ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గ్రామాల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు జూన్ 2న ప్రతి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేత కార్యక్రమాలు జరగనున్నాయని పార్టీ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇప్పటికే ఉన్న జెండా స్థలాలను శుభ్రపరచి, కార్యకర్తలు ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి కార్యకర్త, నాయకుడు సమయపాలన పాటిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమ వివరాలు ఇలా ఉన్నాయి పీరాంచెరువు గ్రామం %-% ఉదయం 8:00 గంటలకు దర్గా ఖలీజ్ ఖాన్ %-% ఉదయం 8:30 గంటలకు బండ్లగూడ గ్రామం %-% ఉదయం 9:00 గంటలకు గంధంగూడ గ్రామం %-% ఉదయం 9:20 గంటలకు హైదేరాషాకోట్ %-% ఉదయం 9:35 గంటలకు ఫార్మాయష్ హెూటల్ చౌరస్తా %-% ఉదయం 9:45 గంటలకు ఈ కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్ర స్థాపన దినోత్సవానికి గౌరవం చెల్లించడంతో పాటు పార్టీ శక్తిని ప్రజల్లోకి చాటిచెప్పే అవకాశం కలుగుతుందని నాయకులు భావిస్తున్నారు.



## బక్రీద్ పండుగకు ముందస్తు ఏర్పాట్లపై లైన్ డిపార్ట్‌మెంట్లతో సమన్వయ సమావేశం




**గండి పేట్ : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ సర్కిల్‌లో బక్రీద్ పండుగ సందర్భంగా శుభ్రత చర్యలపై లైన్ డిపార్ట్‌మెంట్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గౌరవనీయులైన ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బైగ్, అదనపు డీసీపీ శ్రీనివాస్ రావు, అటాపూర్ సీఐ, సబ్ ఇన్స్పెక్టర్లు, ఏఎంఓహెచ్, పశువైద్య అధికారి డాక్టర్ శ్రీకాంత్, సూపర్‌వైజర్లు, ఎస్ఎఫ్ఏలు, జవాన్లు, స్థానిక ఎంఐఎం, కాంగ్రెస్ నేతలు నవాజుద్దీన్, అరీఫ్, ఇస్మాయిల్, నయీమ్, ధనంజయ తదితరులు హాజరయ్యారు.
పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు తీసుకున్నారు. అదనంగా వాహనాలు, కార్మికులు, బ్లాక్ కవర్లను వినియోగించనుండటంపై వివరణ ఇచ్చారు. పౌరులు రోడ్లపై మృతదేహాలను విసరకుండా, వాటిని జిహెచ్ఎంసీ శుభ్రత సిబ్బందికి అప్పగించాల్సిందిగా కోరారు, తద్వారా సముచితంగా పారిపోతాయి.
గత ఏడాది బక్రీద్ సందర్భంగా చేసిన శుభ్రత సేవలపై ప్రతి ఒక్కరూ సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రశంసలు తెలిపారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటా

**మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**



**సంస్థాన్ నారాయణపూర్, మే 31( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన సికిలమెట్ల సత్యనారాయణ శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా మరణించాడు. వారి మరణ వార్త తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయంగా అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంద్రెడ్డి నరసింహ, రత్తిపెల్లి యాదయ్య, భూపని బలరాం, దూసరి వెంకటేష్ గౌడ్, శికిలమెట్ల ప్రసాద్, విశ్వంభర రిపోర్టర్ ప్రభాకర్, సికిల మెట్ల హేమేంధర్, రాములు, యాదయ్య, నేనావత్ కిరణ్, దోమల పెల్లి కిరణ్, వడ్డేపల్లి శివ, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు విజయవంతం చేయాలి

**మండల స్పెషల్ ఆఫీసర్ బి. జయశ్రీ**



**సంస్థాన్ నారాయణపూర్, మే 31( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం కేంద్రంలోమండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి. జయశ్రీ సీజనల్ వ్యాధుల గురించి ప్రభుత్వ డాక్టర్లు ,సూపర్వైజర్లు ,ఏఎన్ఎం లతో, పంచాయతీ కార్యదర్శులు తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. గ్రామాలలో శానిటేషన్ చేయించి, మంచినీటి ట్యాంకులు ప్రతి శుక్రవారం క్లీనింగ్ చేయించాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో ఎమ్మార్వో , ఎంపీడీవో ,ఎంపీఓ ,సూపర్వైజర్ లు ,ఏఎన్ఎం లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ పని వాళ్లిద్దరే చేశారు

**హైదరాబాద్ :** కన్నప్ప'కు సంబంధించిన విజువల్స్ ఉన్న హార్డ్ డిస్క్ మాయం అయ్యిందని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ నిర్మాణ సంస్థలో ఎగ్జిక్యూటివ్ నిర్మాత విజయ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు ఇచ్చిన సంగతి తెలిసిందే. 'కన్నప్ప'లో రెబల్ స్టార్ ప్రభాస్ ఒక ప్రత్యేక పాత్రలో నటించారు. ఆయన సన్నివేశాలకు సంబంధించిన విజువల్ ఎఫెక్ట్స్ కొరియర్ ద్వారా రాగా... ఆ డిస్క్ మాయం అయ్యిందని ఫిల్మ్ నగర్ వర్గాల్లో వినిపించింది. ఇప్పుడు ఈ చోరీలో మనోజ్ హస్తం ఉందనే విధంగా విష్ణు వ్యాఖ్యలు సాగాయి.

వాళ్ళిద్దరిపై విష్ణు మంచు అనుమానం...
మనోజ్ దగ్గర రఘు, చరిత ఉద్యోగులు!

జూన్ 27న తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషలలో భారీ ఎత్తున 'కన్నప్ప' విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు విష్ణు మంచు. శుక్రవారం చెన్నైలో ప్రెస్ మీట్ నిర్వహించారు అందులో హార్డ్ డిస్క్ మాయం కావడం గురించి విలేకరులు ప్రశ్నించగా..."మనోజ్ మంచు దగ్గర పనిచేసే రఘు, చరిత కన్నప్ప హార్డ్ డిస్క్ మాయం చేశారు. వాళ్లంతట వాళ్ళుగా హార్డ్ డిస్క్ తీశారా? లేదంటే ఎవరైనా చెబితే ఆ పని చేశారా? అనేది నాకు తెలియదు. ఈ చోరీ వెనుక ఉన్నది ఎవరనేది తెలియాలి" అని విష్ణు మంచు వ్యాఖ్యానించారు. మనోజ్ దగ్గర పని చేసే వ్యక్తులు అని చెప్పడం ద్వారా తమ్ముడు మీద ఆయన అనుమానం వ్యక్తం చేసినట్లు అయ్యింది. చెన్నైలో 'కన్నప్ప' ప్రెస్ మీట్ జరిగిన రోజే మంచు మనోజ్ రీ ఎంట్రీ సినిమా 'భైరవం' థియేటర్లలో విడుదలైంది. అందులో ఆయన విలన్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ చేశారు. మనోజ్ నటనకు మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమా విడుదల సందర్భంగా 'ఆయన కొడుకు వచ్చాడని చెప్పు' అని మనోజ్ ఒక ట్వీట్ చేశారు. అందులో తండ్రి మోహన్ బాబు పెదరాయుడు గెటప్ స్టిల్ ఉండగా... 'భైరవం'లో తాను లుంగీ కట్టిన స్టిల్ పోస్ట్ చేశారు మనోజ్. మరి, ఈ అన్నదమ్ముల గొడవ ఎంత దూరం వెళుతుందనేది చూడాలి.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుంది..

ఖమ్మం : ఎన్నికల్లో 90 సీట్లతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని టపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో ఆస్తి గొడవలు జరుగుతున్నాయి, వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో ఆ పార్టీ కనిపించదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఖమ్మంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గిరిజన తండాలను గుర్తించిన తొలి నేత ఇందిరా గాంధీ. ఆదివాసుల అభివృద్ధి కోసం ల్యాండ్ సీలింగ్ చట్టం తీసుకొచ్చారు. ఆ చట్టానికి జీవం పోసిన ఘనత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుదే అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల కోసం ప్రత్యేక చట్ట సవరణలు చేసింది. కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. పోడు భూముల కోసం పోరాడిన గిరిజనులపై కేసులు పెట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వం. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద 6.69 లక్షల ఎకరాలకు హక్కులు కల్పించింది కాంగ్రెస్. ప్రభుత్వం చేపట్టిన ఇందిర సౌర గిరి జల వికాసం పథకంతో గిరిజనుల జీవితాల్లో కొత్త అధ్యాయం మొదలైందన్నారు. గిరిజనులకు పిసిసిలో సముచిత ప్రాధాన్యం కల్పించేందుకు కృషి చేస్తాను.తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు నుంచి సన్న బియ్యం వరకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు కొనసాగిస్తోంది. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ దేశంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజల సమస్యలను అర్థం చేసుకున్నారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు కుల గణన సర్వే పూర్తి చేసిన ఘనత సీఎం రేవంత్, మంత్రులదే. జల్- జమీన్-జంగల్ నినాదాన్ని ముందుకు తీసుకెళ్లిన ఏకైక పార్టీ కాంగ్రెస్. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కృషి చేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. తెలంగాణలో బీజేపీకి చోటు లేదు .. రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ ఆ పార్టీని ఆదరించరు. తెలంగాణలో 90 సీట్లతో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుంది. బిఆర్ఎస్ లో ఆస్తుల కోసం కొట్లాటలు జరుగుతున్నాయి.

# పిల్లలు ధ్యానంతో ఏకాగ్రత సాధించి చదువులో రాణించాలి






**ట్రైనింగ్ ఎస్సై కట్ట శివశంకర్ రెడ్డి**

**సంస్థాన్ నారాయణపూర్, మే 31( సూర్య ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా యువజన, క్రీడల అధికారి కే ధనాంజనియులు, స్థానిక ట్రైనింగ్ ఎస్సై కట్ట శివ శంకర్ రెడ్డి పాల్గొని శిక్షణలో పాల్గొన్న బాల బాలికలకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు డివైఎస్ఓ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాన్ని ఉపయోగించుకున్నటువంటి బాలబాలికలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ జీవితంలో యోగాను, ఆటలను భాగం చేసుకుని ఉన్నత స్థానానికి ఎదగాలని మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని భవిష్యత్తులో క్రీడాకారుల ఎదగడానికి ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ఉపయోగపడతాయని ఈ కార్యక్రమంలో వారు మాట్లాడటం జరిగినది. స్థానిక ట్రైని ఎస్ఐ మాట్లాడుతూ పిల్లలు ధ్యానంతో ఏకాగ్రత




సాధించి చదువులో రాణించాలని చిన్నప్పుడే యోగాను జీవితంలో భాగం చేసుకుని రోజు చేస్తూ ఉంటే మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు అని జీవితంలో క్రీడలను భాగం చేసుకోవాలని క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించడం జరిగినది. అదేవిధంగా భేటీ బచావో బేటి పడావో ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి క్రీడల అధికారి ప్రారంభించడం జరిగినది. ఆడపిల్లలు చదువులో రాణించాలని ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు బాల బాలికలు చదువుకు దూరం కాకుండా ప్రతి ఒక్కరు చదువుకోవాలని ఈ యొక్క కార్యక్రమంలో ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ సిబ్బంది భార్గవి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన,క్రీడల అధికారి కే ధనంజనీయులు, స్థానిక ట్రైనింగ్ ఎస్సై కట్ట శివశంకర్ రెడ్డి టైక్వాండో మాస్టర్ గుర్రం కృష్ణ,ఉమెన్ వెల్ఫేర్ సిబ్బంది భార్గవి, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు సిలువేరు సైదులు,మార్నింగ్ వాకర్స్ బద్దుల మురళి, తెలంగాణ బిక్షం,టైక్వాండో మాస్టర్ భరత్,వెంకటేష్,డాన్స్ మాస్టర్ నరేష్, రవికాంత్ చారి, ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్ బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఓబులాపురం మైన్స్.. విచారణకు దూరంగా ముగ్గురు న్యాయమూర్తులు

**హైదరాబాద్ :** ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కేసు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో అక్రమ మైనింగ్‌కు సంబంధించిన ఒక ప్రముఖ కేసు. ఈ కేసులో గాలి జనార్దన్ రెడ్డి, బీవీ. శ్రీనివాసరెడ్డి, ఓఎంసీ కంపెనీ, మెఫజ్ ఖాన్, వీడీ.రాజగోపాల్‌లపై సీబీఐ కోర్టు మే 6, 2025న ఏడేళ్ల జైలు శిక్ష విధించింది.తెలంగాణ హైకోర్టు చరిత్రలో ఒక అసాధారణ సంఘటన చోటుచేసుకుంది. ఒకే కేసు విచారణ నుంచి ఒకే రోజు ముగ్గురు న్యాయమూర్తులు తప్పుకోవడం ఈ కోర్టు ఆవిర్భావం నుంచి ఇదే మొదటిసారి. ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ)కి సంబంధించిన అక్రమ మైనింగ్ కేసులో దోషులు దాఖలు చేసిన బెయిలు పిటిషన్ల విచారణ నుంచి జస్టిస్ కె. శరత్, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ, జస్టిస్ నగేశ్ భీమపాకలు తమను తాము తప్పించుకున్నారు. ఈ సంఘటన న్యాయవ్యవస్థలో నీతి, నిష్పాక్షికత, విచారణ పారదర్శకతను నిర్ధారించేందుకు న్యాయమూర్తులు తీసుకునే నిర్ణయాల గురించి మరోసారి చర్చను రేకెత్తించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కేసు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో అక్రమ మైనింగ్‌కు సంబంధించిన ఒక ప్రముఖ కేసు. ఈ కేసులో గాలి జనార్దన్ రెడ్డి, బీవీ. శ్రీనివాసరెడ్డి, ఓఎంసీ కంపెనీ, మెఫజ్ ఖాన్, వీడీ.రాజగోపాల్‌లపై సీబీఐ కోర్టు మే 6, 2025న ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ, దోషులు తెలంగాణ హైకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు, శిక్షను సస్పెండ్ చేయాలని, బెయిలు మంజూరు చేయాలని కోరారు. గాలి జనార్దన్ రెడ్డి తన శిక్షను పూర్తిగా రద్దు చేయాలని కూడా అభ్యర్థించారు. ఈ కేసు రాజకీయ, ఆర్థిక, న్యాయపరమైన దృష్టితో అత్యంత సునిశితమైనది. గాలి జనార్దన్‌రెడ్డి, కర్ణాటకలో బీజేపీకి చెందిన మాజీ మంత్రి, ఈ కేసులో ప్రధాన దోషిగా ఉన్నారు, ఇది ఈ కేసును మరింత గమనార్హంగా చేసింది. అక్రమ మైనింగ్ ఆరోపణలు, సీబీఐ దర్యాప్తు, మరియు దీని రాజకీయ ప్రభావం ఈ కేసును దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మార్చాయి., ఓబుళాపురం మైనింగ్ కేసుకు సంబంధించిన బెయిలు పిటిషన్ల విచారణ తెలంగాణ హైకోర్టులో మూడు వేర్వేరు బెంచ్‌ల ముందుకు వచ్చింది. ఈ రోజు జరిగిన సంఘటనలు ఇలా ఉన్నాయి.జస్టిస్ కె. శరత్: ఉదయం కోర్టు సమావేశమైన వెంటనే, ఈ కేసు జస్టిస్ కె. శరత్ బెంచ్ ముందుకు వచ్చింది. అయితే, జస్టిస్ శరత్ విచారణ చేపట్టకుండా, ఈ కేసును మరో న్యాయమూర్తి బెంచ్‌కు బదిలీ చేయాలని రిజిస్ట్రీకి ఆదేశించారు. జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ: అనంతరం, పిటిషన్లు జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ బెంచ్ ముందుకు వచ్చాయి. సాయంత్రం 7 గంటల సమయంలో విచారణ ప్రారంభం కాగానే, ఈ న్యాయమూర్తి కూడా విచారణ నుంచి తప్పుకున్నారు, మరో బెంచ్‌కు బదిలీ చేయాలని సూచించారు. జస్టిస్ నగేశ్ భీమపాక: చివరగా, ఈ కేసు సీనియర్




న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక బెంచ్ ముందుకు వచ్చింది. న్యాయవాదులు ఇద్దరు న్యాయమూర్తులు ఇప్పటికే తప్పుకున్నారని, ఈ కేసును విచారించాలని అభ్యర్థించారు. జస్టిస్ భీమపాక ఫైళ్లను పరిశీలించి, ఈ కేసు ఓబుళాపురం మైనింగ్ కేసుకు సంబంధించినదని గుర్తించి, తాను కూడా విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.ఈ ముగ్గురు న్యాయమూర్తుల తప్పుకోలు కారణంగా, బెయిలు పిటిషన్ల విచారణ మరో వారం వాయిదా పడింది. ఈ సంఘటన తెలంగాణ హైకోర్టు చరిత్రలో ఒక అరుదైన రికార్డుగా నిలిచింది.న్యాయమూర్తులు ఒక కేసు విచారణ నుంచి తప్పుకోవడం(రెక్యూజల్) న్యాయవ్యవస్థలో అసాధారణం కాదు. వ్యక్తిగత కారణాలు, గతంలో కేసుతో సంబంధం, లేదా నిష్పాక్షికతకు సంబంధించిన ఆందోళనలు వంటి కారణాల వల్ల న్యాయమూర్తులు తప్పుకోవచ్చు. భారత న్యాయవ్యవస్థలో, న్యాయమూర్తులు తమ నిష్పాక్షికతను కాపాడుకోవడానికి, న్యాయప్రక్రియలో విశ్వాసాన్ని నిలబెట్టడానికి ఈ విధానాన్ని అనుసరిస్తారు. అయితే, ఒకే కేసులో, ఒకే రోజు ముగ్గురు న్యాయమూర్తులు తప్పుకోవడం అసాధారణం గమనార్హం.ఈ కేసులో న్యాయమూర్తులు తప్పుకోవడానికి కచ్చితమైన కారణాలు వెల్లడించబడలేదు. సాధారణంగా, న్యాయమూర్తులు కేసులో గతంలో పాల్గొన్నట్లయితే, ఆర్థిక లేదా వ్యక్తిగత సంబంధాలు ఉంటే, లేదా నిష్పాక్షికతపై ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంటే తప్పుకుంటారు. ఓబుళాపురం కేసు రాజకీయంగా సునిశితమైనది కావడం, దానిలో ప్రముఖ వ్యక్తులు పాల్గొనడం వల్ల న్యాయమూర్తులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించినట్లు కనిపిస్తుంది.ఈ కేసులో దోషుల తరపు న్యాయవాదులువాసిరెడ్డి విమల్ వర్మ, నాగముత్తు (గాలి జనార్దన్ రెడ్డి తరపున), పప్పు నాగేశ్వరరావు (బీవీ. శ్రీనివాసరెడ్డి తరపున), సురేశ్ (ఓఎంసీ కంపెనీ తరపున), బి. నళిన్కుమార్ (అలీఖాన్ తరపున), సీబీఐ తరపున శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపించేందుకు ఉదయం నుంచి సాయంత్రం 7:30 గంటల వరకు వేచి ఉన్నారు. అయితే, ముగ్గురు న్యాయమూర్తుల తప్పుకోలు వల్ల విచారణ జరగకపోవడంతో, దోషులు మరో వారం వేచి ఉండాల్సి వచ్చింది. మే 21న జస్టిస్ నందికొండ నర్సింగ్ రావు విచారణలో, న్యాయవాదులు ఏడేళ్ల కంటే తక్కువ శిక్ష ఉన్న కేసుల్లో శిక్షను సస్పెండ్ చేసి బెయిలు మంజూరు చేయడం సంప్రదాయమని వాదించారు. దోషులు ఇప్పటికే మూడున్నరేళ్లకు పైగా జైలు శిక్షను అనుభవించారని, అందువల్ల బెయిలు ఇవ్వాలని కోరారు. అయితే, సీబీఐ నుంచి వివరణ అవసరమని జస్టిస్ నర్సింగ్ రావు తీర్పును వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో, తాజా తప్పుకోలు సంఘటన విచారణను మరింత ఆలస్యం చేసింది.ఈ సంఘటన తెలంగాణ హైకోర్టు చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ఒకే రోజు ముగ్గురు న్యాయమూర్తులు తప్పుకోవడం వల్ల న్యాయవ్యవస్థలో పారదర్శకత, నిష్పాక్షికత యొక్క ప్రాముఖ్యత మరోసారి ఉద్ఘాటించబడింది. అయితే, ఈ తప్పుకోలు విచారణలో ఆలస్యానికి దారితీసింది, ఇది దోషులకు, సమాజంలోని ఇతర పక్షాలకు న్యాయం ఆలస్యం కావచ్చనే ఆందోళనను రేకెత్తించింది.ఈ కేసు రాజకీయంగా సునిశితమైనది కావడం వల్ల, న్యాయమూర్తుల తప్పుకోలు బాహ్య ఒత్తిడులు లేదా రాజకీయ ప్రభావం ఉందనే అనుమానాలను కూడా రేకెత్తించవచ్చు. అయితే, న్యాయమూర్తులు తమ నిర్ణయాలను వెల్లడించనందున, ఇవి కేవలం ఊహాగానాలుగా మాత్రమే మిగులుతాయి. భారత న్యాయవ్యవస్థలో న్యాయమూర్తులు తమ నిష్పాక్షికతను కాపాడుకోవడానికి తీసుకునే ఈ చర్యలు, న్యాయప్రక్రియలో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడానికి కీలకమైనవి.

## పని చేయని టోల్ ప్లాజా స్కానర్

**నల్గొండ :** హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారి పై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. పంతంగి టోల్ వద్ద టోల్ ప్లాజా స్కానర్ లు సాంకేతికంగా మొరాయించడంతో భారీ గా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనదారుల ఆగ్రహం పెరిగిపోవడంతో టోల్ సిబ్బంది వసూలు చేయకుండా వాహనాలను వదిలిపెడుతున్నారు.విజయవాడ వైపు వెళ్లే వాహనాల ప్రవాహం పెరగడంతో టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సమయంలో టోల్ వసూలు వ్యవస్థ సాంకేతికంగా మొరాయించడంతో స్కానింగ్ సమస్యలు, గేట్లు సరిగా పనిచేయకపోవడంతో వాహనాలు ఎక్కువసేపు నిలిచిపోయాయి. వాహనదారులు ఆగ్రహంతో టోల్ సిబ్బందిని నిలదీసారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సాఫ్ట్వేర్ ప్రాబ్లెం కారణంగా ఫాస్ట్ ట్యాగ్ పని చేయకపోవడం, టోల్ సర్వర్ స్పందించకపోవడంతో హనాల రద్దీ పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో జామును తగ్గించేందుకు సిబ్బంది టోల్ వసూలు లేకుండానే వాహనాలను వదిలిపెడుతున్నారు తరచూ ఇలాగే సమస్యలు తలెత్తుతుండడం పట్ల వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తూ టోల్ నిర్వహణపై ప్రశ్నలు వేస్తున్నారు. ప్రముఖ హైవేపై ఇలాంటి అవ్యవస్థలు ప్రయాణికుల ఊపిరి పట్టేస్తున్నాయి.అధికారులు, టోల్ నిర్వాహకులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## బిజినెస్

### 2024-25 జీడీపీ వృద్ధి 6.5 శాతం




గత ఆర్థిక సంవత్సరం (2024-25) నాలుగో త్రైమాసికం (క్యూ4)లో జీడీపీ వృద్ధి రేటు మార్కెట్ అంచనాలను మించి ఏడాది గరిష్ఠ స్థాయి 7.4 శాతానికి పెరిగింది. ప్రైవేట్ వినియోగం పుంజుకోవడంతో పాటు నిర్మాణం, తయారీ రంగాలు మంచి పనితీరును కనబర్చడం ఇందుకు దోహదపడింది. క్యూ4 వృద్ధి దన్నుతో 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి జీడీపీ వృద్ధి 6.5 శాతంగా నమోదైంది. ఇది నాలుగేళ్ల కనిష్ఠ స్థాయి, 2023-24 వృద్ధి రేటు 9.2 శాతంతో పోలిస్తే బాగా తగ్గినప్పటికీ, ఈ ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం అంచనా వేసిన స్థాయిలోనే ఉంది. అంతేకాదు, చైనాతో పోలిస్తే భారత్ మెరుగైన స్థితిలో ఉంది. ఈ జనవరి-మార్చిలో చైనా జీడీపీ వృద్ధి 5.4 శాతమే. వార్షిక, త్రైమాసిక వృద్ధిపరంగా ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న బడా ఆర్థిక వ్యవస్థగా భారత్ తన అగ్రస్థానాన్ని కొనసాగించింది. వరుసగా నాలుగేళ్లుగా భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లోకెల్లా అధిక వృద్ధిని నమోదు చేస్తోంది. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం రూ.330.68 లక్షల కోట్లకు (3.9 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది. తద్వారా ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో 6.3-6.8 శాతం వృద్ధి రేటుతో భారత్ జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే అవకాశాలున్నాయి. మరికొన్నేళ్లలో భారత ఎకానమీ సైజు 5 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని అంచనా.

### నాలుగేళ్లలో రూ.8,000 కోట్ల పెట్టుబడులు





అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్.. వచ్చే మూడు నుంచి నాలుగేళ్ల కాలంలో రూ.8,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడులతో దేశవ్యాప్తంగా కొత్తగా 4,300 పడకలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపింది. కొత్త హాస్పిటల్స్ ఏర్పాటు సహా ప్రస్తుత హాస్పిటల్స్ విస్తరణ ద్వారా ఈ అదనపు పడకలను చేర్చుకోనున్నట్లు అపోలో హాస్పిటల్స్ పేర్కొంది. ఇప్పటికే తొలి దశలో 2,000 పడకల ఏర్పాటుకు సంబంధించిన పనులు సాగుతున్నాయని పేర్కొంది. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ హాస్పిటల్స్ విస్తరణ ద్వారా 160 పడకలు చేర్చుకోవటంతో పాటు గచ్చిబౌలిలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న హాస్పిటల్‌తో హైదరాబాద్‌లో మొత్తం పడకల సంఖ్య 1,400కు చేరుకోనుందని తెలిపింది. అలాగే బెంగళూరులో 200 పడకల సామర్థ్యం గల హాస్పిటల్ కొనుగోలుతో పాటు కొత్త హాస్పిటల్ ఏర్పాటుతో మొత్తం పడకల సంఖ్య 1,500కు చేరుకోనుందని పేర్కొంది. మరోవైపు పుణె, కోల్‌కతా, ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో నెలకొల్పుతున్న హాస్పిటల్స్ కూడా ఈ ఏడాది అందుబాటులోకి రానున్నాయని తెలిపింది. క్యూ4 ఆదాయం రూ.5,592 కోట్లు: మార్చితో ముగిసిన చివరి త్రైమాసికం (క్యూ4)లో అపోలో హాస్పిటల్స్ రూ.5,592 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయంపై రూ.390 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే కాలం (రూ.254 కోట్లు)తో పోల్చితే లాభం 54 శాతం వృద్ధి చెందగా ఆదాయం (రూ.4,944 కోట్లు) 13 శాతం పెరిగింది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను రూ.21,794 కోట్ల ఆదాయంపై రూ.1,446 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. కాగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.5 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకు రూ.10 తుది డివిడెండ్‌ను డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది.

# ఉషా సరికొత్త ఉత్పత్తులు



భారత దేశంలో ఉన్న వినియోగదారుల మాన్నికైనా వస్తువులను అందించే బ్రాండ్ ఉషా. ఈ అంతర్జాతీయ బ్రాండ్ తాజాగా మూడు వంటగది పరికరాలైన 1200ఔ వీ+ మిక్సర్ గ్రైండర్, ఉషా కోల్ట్ ప్రైమ్ మిక్సర్ గ్రైండర్, ఉషా ఓ టి జి 20 ూ ఒవెన్ టోస్టర్ గ్రిల్లర్ తో విస్తరిస్తున్నట్టు ప్రకటించింది. అధిక పనితీరు, ఆధునిక జీవనం కోసం తయారు చేయబడినది. "భారత గృహాలు మారుతున్న జీవ విధానాన్ని, విభిన్న అలవాట్లను ఆస్వాదిస్తున్నందున సామర్థ్యం, డిజైన్, వాడుక ని కాలగలిపు అందించే ఉత్పత్తులను అందించడం మనం ముఖ్యమైన లక్ష్యం. ప్రతి ఒక్క పరికరం సాటిలేని వంట అనుభవాన్ని అందించడానికి తగ్గట్టు ఎక్కడా చూడని ఫీచర్స్ ని, ఆలోచనాత్మకమైన డిజైన్ ని అందిస్తున్నాయి."లాంచ్ గురించి మాట్లాడుతూ ఉషా ఇంటర్నేషనల్ పరికరాల ప్రెసిడెంట్ మిస్టర్ రామ్ సుందర్శన్ అన్నారు. ఉషా 1200 ఔ ఎం జి (టర్బో ఎక్స్) మిక్సర్ గ్రైండర్. ఎక్కువ నాణ్యత కలిగిన 1200 ఔ, 100 కాపర్ మోటార్ తో పాటు రెండు బాల్ బేరింగ్ ల తో పాటు 24,000 ౹పావీని అందిస్తుంది. అది గట్టి పదార్థాలైన పసుపు వంటి వాటిని కూడా చాలా సులభంగా గ్రైండ్ చేయగలదు. ముఖ్యమైన ఫీచర్స్ లో సులభమైన వాడుక కోసం క్లిప్ పెట్టి లాక్ చేసే జార్ లను, మూడు ఇంతల వేగం కలిగిన సెట్టింగ్ లను ఇంచ్ ల తో గ్రైండింగ్ ని మెత్తగా చేస్తాయి. 90 నిమిషాల నిరంతర పని సమయాన్ని అందించగలవు. అది నాలుగు గ్రేడ్ ల స్టెయిన్ లెస్ స్టీల్ బ్లేడ్ లతో వస్తుంది. పోలీ కార్బొనేట్ మూతలను, స్వీయ పనితీరుని మెరుగుపరిచే బ్రాన్జ్ బుష్ లతో, స్టెయిన్ లెస్ స్టీల్ బ్లేడ్ లతో వస్తుంది. షాక్ నిరోధక ఏబిఎస్ శరీరంతో, యాంటీ స్కిడ్ పాదంతోపాటు వచ్చే పళ్ల జాలీతో టర్బో ఎక్స్ యొక్క ధర ?10,290 ఉంటుంది మరియు అది 2 సంవత్సరాల ఉత్పత్తి వారంటీ తోపాటు 5 ఏండ్ల మోటార్ వారెంటీతో వస్తుంది. చక్కని డిజైన్ తో పాటు మంచి పనితీరుతో రావడం వల్ల ఉషా కోల్ట్ ప్రైమ్ మిక్సర్ గ్రైండర్ మన రోజువారీ వాడుక కోసం డిజైన్ చేయబడినది. అది 500 ఔ, 100% కాపర్ మోటార్ తో పాటు 20,000 ౹పావీ వేగం తో వస్తుంది మరియు దానిలో మూడు స్టెయిన్ లెస్ స్టీల్ జార్స్ ఉంటాయి దాని తోపాటు 4 ఫిన్ టెక్నో బ్లేడ్ లను, లీక్ లేని ఫ్లెక్సీ మూతలను మరియు ఎర్గనమిక్ హ్యాండిల్ లను కలిగి ఉంటుంది. అవి తడి మరియు పొడి గ్రైన్డింగ్ లకు మరియు చట్నీ లకు బాగా పనికొస్తాయి. ఈ పరికరం మూడు వేగాల కలిగిన సెట్టింగ్ లను, డ్యూయల్ వేగం కలిగిన ఇంచింగ్ తో పాటు మెరుగైన నియంత్రణ ని అందిస్తుంది. దాని డిజైన్ లో షాక్ ప్రూఫ్ ఏబిఎస్ శరీరం, క్రోమ్ డీటైలింగ్, జారిపోకుండా ఉండే విధంగా అదనపు భద్రత కోసం రక్షణ ఫ్లగ్ ని అందిస్తుంది. కోల్ట్ ప్రైమ్ ధర ?4,690. అది 2- సంవత్సరాల ఉత్పత్తి వారెంటీ తో పాటు, 5 సంవత్సరాల మోటార్ వారెంటీని, రెండు ఏండ్లు ఉచిత ఇంటి సవేలను కలిగి ఉంటుంది.

## గోల్డ్ లోన్స్‌పై కేంద్రం కీలక నిర్ణయం..
## కొత్త మార్గదర్శకాలు ప్రతిపాదనలో ఆర్‌బీఐ!




ఇంట్లో ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకోవడాన్ని గోల్డ్ లోన్ అంటారు. దీనికి సంబంధించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏకరీతి నియమాలను రూపొందించాలని నిర్ణయించింది. భారతదేశంలో బంగారాన్ని పెట్టుబడిగా భావిస్తారు. ఇది కష్ట సమయాల్లో ఉత్తమ మూలధనంగా ఉపయోగప డుతుంది. బహుశా ఈ నమ్మకం వల్లనే, పురాతన కాలం నుండి దేశంలో 'గోల్డ్ లోన్' లాంటి సౌకర్యం ఉంది. 'మదర్ ఇండియా' సినిమాలోని 'బిర్జు' ని మీరు గుర్తుంచుకునే ఉంటారు. అతను తన తల్లి తనఖా పెట్టిన గాజులను సుఖి లాలా నుండి విడిపించుకుంటాడు. ఎందుకంటే అతని తల్లి ఆ గాజులకు బదులుగా లాలా నుండి అప్పు తీసుకుంది. గతంలో, గ్రామాలు, పొరుగు ప్రాంతాలలో, ధనవంతులు లేదా వడ్డీ వ్యాపారులు తమ బంగారాన్ని తాకట్టుగా ఉంచి అవసరమైన వారికి నగదు ఇచ్చేవారు. అప్పుడు ఈ బంగారం తరచుగా జప్తు చేయడం జరిగేది. తరువాత, దీని నుండి ప్రజలను రక్షించడానికి, బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనా న్స్ కంపెనీలు బంగారు రుణాల అందించడం ప్రారం భించాయి. ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులు, ఈ బంగారు రుణ సౌకర్యాన్ని ఏకరీతి నిబంధనల పరిధిలోకి తీసుకురావాలని కోరుకుంటోంది. సామాన్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆర్‌బిఐకి అనేక సూచనలు చేసింది. భారత రిజర్వ్ బ్యాంక్ రూపొందించిన బంగారు రుణాల కోసం ఏకరీతి నియమాల ముసాయిదాను ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం సమీక్షించింది. దీని తరువాత, కొత్త నిబంధనలను అమలు చేసే ముందు అనేక విషయాలను దృష్టిలో ఉంచుకోవాలని =దీ×ని కోరింది. సామాన్యులకు బంగారు రుణం అవసరమని దృష్టిలో ఉంచుకుని, కొత్త నిబంధనలను అమలు చేస్తున్నప్పుడు, చిన్న మొత్తాలకు రుణాలు తీసుకునే వారిపై ప్రతికూల ప్రభావం చూపకూడదని ప్రభుత్వం పేర్కొంది. అంతే కాదు, వీలైతే, రూ. 2 లక్షల వరకు బంగారు రుణం తీసుకునే వ్యక్తులను ఆర్‌బిఐ ఈ కఠినమైన నిబంధనల పరిధికి దూరంగా ఉంచాలి. తద్వారా చిన్న రుణగ్రహీతలు త్వరగా, సకాలంలో బంగారు రుణాన్ని పొందవచ్చు. ఈ బంగారు రుణ నియమాలను సరిగ్గా అమలు చేయడానికి సమయం పడుతుంది. కాబట్టి, దాని సన్నాహాలు పూర్తి చేసిన తర్వాత, జనవరి 1, 2026 కి ముందు దీనిని అమలు చేయకూడదని కేంద్ర మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ సూచనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమీక్షిస్తోంది. త్వరలో దానిపై నిర్ణయం తీసుకోవచ్చు. అదే సమయంలో, ప్రభుత్వం తన సూచనలపై, ఈ విషయానికి సంబంధించిన అన్ని వాటాదారులను ఆర్‌బిఐ సంప్రదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఇది సామాన్య ప్రజల నుండి సూచనలను కూడా పొందుతుంది. కొత్త నిబంధనల ప్రకారం, వెండి ఆభరణాలు, నాణేలను తాకట్టు పెట్టడం ద్వారా కూడా రుణాలు తీసుకోవచ్చు. దీనికి కూడా ఆర్‌బిఐ ప్రమాణాలను నిర్దేశిస్తుంది. ఇది 925 స్వచ్ఛత వెండికి చెల్లుబాటు కావచ్చు. ఇది కాకుండా, బంగారు రుణం కోసం కస్టమర్‌తో సంతకం చేసే ఒప్పందంలో ప్రతి నియమం గురించి పూర్తి సమాచారం

# గుజరాత్ గుండె పగిలింది!

## స్పోర్ట్స్



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2025లో భాగంగా శుక్రవారం గుజరాత్ టైటాన్స్ ముంబయి ఇండియన్స్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరిగింది. ఈ పోరులో మొదట బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లకు 5 వికెట్లు నష్టపోయి 228 పరుగులు సాధించింది. ఛేదనలో గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 208 రన్స్ చేయగలిగింది. ఇలా కీలకమైన పోరులో 20 పరుగుల తేడాతో ఓటమి పాలై, ఇంటిముఖం పట్టింది. గుజరాత్ ఓటమిని జీర్ణించుకోలేకపోయిన అభిమానులు, ఆ జట్టు ఆటగాళ్ల కుటుంబసభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. మ్యాచ్ అనంతరం గుజరాత్ టైటాన్స్ కోచ్ అశిష్ నెహ్రా కుమారుడు స్టాండ్స్‌లో ఏడుస్తూ కనిపించాడు. అలాగే శుభ్‌మన్ గిల్ సోదరి కూడా కన్నీరు కార్చారు. ఈ మ్యాచ్‌లో మూడు క్యాచ్‌లను గుజరాత్ టైటాన్స్ ఆటగాళ్లు జారవిడిచారు. ఇవే వారిని విజయానికి దూరం చేశాయి. మూడు పరుగుల వద్ద రోహిత్ శర్మ ఇచ్చిన క్యాచ్‌ను గెరాల్డ్ కొయెట్జీ జారవిడిచాడు. తర్వాత 12 పరుగుల వద్ద హిట్‌మ్యాన్ ఇచ్చిన క్యాచ్‌ను కుశాల్ మెండిస్ కూడా ఒడిసి పట్టుకోలేకపోయాడు. ఈ తప్పిదాలు మ్యాచ్‌ను మలుపు తిప్పాయి. తనకు వచ్చిన లైఫ్‌లను సద్వినియోగం చేసుకున్న రోహిత్ 4 సిక్స్‌లు, 9 ఫోర్ల సాయంతో ఏకంగా 81 పరుగులు చేశాడు. సూర్యకుమార్ యాదవ్ ఇచ్చిన క్యాచ్‌ను కూడా మెండిస్ వదిలేశాడు. దీని తర్వాత మరో ఎనిమిది పరుగులు మాత్రమే జోడించి స్కై (33) పెవిలియన్ బాట పట్టాడు. చివర్లో హార్దిక్ పాండ్య విరుచుకుపడటంతో ముంబయి 228 పరుగులు చేయగలిగింది. 'ఇది నిజంగా అద్భుతమైన మ్యాచ్. నిజానికి మేం చక్కగానే ఆడాం. కానీ చివరి మూడు, నాలుగు ఓవర్లు మాకు మ్యాచ్‌ను దూరం చేశాయి. మూడు తేలికైన క్యాచ్‌లను వదిలేసి, మ్యాచ్ గెలవాలంటే అసాధ్యం. అలాంటి పరిస్థితుల్లో బ్యాటర్లను నియంత్రించడం బౌలర్లకు అంత తేలిక కాదు. మేం వారిని 210 పరుగులకు కట్టడి చేసి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. చివరి ఓవర్లోనూ మేం ఒకటి, రెండు సిక్స్‌లు తక్కువ ఇచ్చి ఉంటే బాగుండేది' అని మ్యాచ్ అనంతరం గుజరాత్ టైటాన్స్ సారథి శుభ్‌మన్‌గిల్ అన్నాడు

### బుమ్రా బౌలింగ్ కోటా పూర్తి కానంత వరకూ..
### మ్యాచ్ ముగియనట్లే: ఏబీ డివిలియర్స్



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2025లో భాగంగా ముంబయి ఇండియన్స్ గుజరాత్ టైటాన్స్ మధ్య శుక్రవారం ఎలిమినేటర్ మ్యాచ్ జరిగింది. ఈ పోరులో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి, గుజరాత్ ముందు 228 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఛేజింగ్‌లో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 208 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో ముంబయి ఇండియన్స్ 20 పరుగుల తేడాతో ఈ మ్యాచ్‌ను గెలిచింది. పంజాబ్ కింగ్స్‌తో క్వాలిఫయర్ 2 ఆడేందుకు అర్హత సాధించింది. పరాజయం పాలైన గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా కీలక సమయంలో వాషింగ్టన్ సుందర్‌ను తన అద్భుతమైన యార్కర్‌తో 48 పరుగుల వద్ద క్లీన్‌బౌల్డ్ చేశాడు. నాలుగో వికెట్‌కు సాయిసుదర్శన్‌తో కలిసి అతడు నెలకొల్పిన 84 పరుగుల భాగస్వామ్యానికి తెర దించాడు. ఇదే మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ఈ విషయమై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ ఓ లైవ్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాంతో మాట్లాడాడు. "బుమ్రాకు సరైన సమయంలో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ బంతిని అందించాడు. సాయి సుదర్శన్ అతడి బౌలింగ్‌లో బాగా ఆడాడు. అందుకే బుమ్రాతో కాస్త ఆలస్యంగా బౌలింగ్ చేయించాడు. ఎప్పుడైతే జస్ప్రీత్ బుమ్రా తన కోటాలో మిగిలిన రెండు ఓవర్లు వేయడానికి వచ్చాడో.. అప్పుడే నా కుమారుడితో నేను.. 'అతడి బౌలింగ్ పూర్తయ్యేంత వరకు, ఈ మ్యాచ్ ముగియనట్లే' అన్నాను. తాను ఎందుకు అత్యుత్తమమో బుమ్రా ఈ మ్యాచ్‌లో మరోసారి నిరూపించుకున్నాడు' అని ఏబీ డివిలియర్స్ అన్నాడు. అలాగే ఈ సీజన్లో భీకర ఫామ్‌లో ఉన్న సాయిసుదర్శన్ వికెట్ కోల్పోవడంపై కూడా అతడు మాట్లాడాడు. 'రిచర్డ్ గ్లీసన్ బౌలింగ్‌లో 16వ ఓవర్లో సాయిసుదర్శన్ (80) పెవిలియన్ బాటపట్టాడు. ఇది కూడా మ్యాచ్‌కు మరో టర్నింగ్ పాయింట్. ఈ కీలకమైన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ఏదీ తమకు అనుకూలంగా జరగలేదు. వాళ్లు మూడు క్యాచ్‌లు డ్రాప్ చేశారు. కుశాల్ మెండిస్ హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు' అని డివిలియర్స్ ముగించాడు.

### గంభీర్ సెలక్ట్ చేయడు..
### రిజెక్ట్ మాత్రమే చేస్తాడు: అతుల్ వాసన్




**ఇంటర్నెట్ డెస్క్:** టీమ్‌ఇండియా జూన్ 20 నుంచి ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఇందులోభాగంగా అయిదు టెస్టుమ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈనేపథ్యంలో ఇటీవలే ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్న భారత జట్టును బీసీసీఐ సెలక్టర్లు ప్రకటించారు. ఇందులో శ్రేయస్ అయ్యర్‌కు స్థానం దక్కలేదు. నిజానికి అతడు మంచి ఫామ్‌లో ఉన్నాడు. ప్రస్తుత ఐపీఎల్‌లోనూ చక్కగా రాణిస్తున్నాడు. అయినా జట్టులో చోటు దొరకలేదు. ఇదే విషయమై విలేకర్లు ప్రశ్నిస్తే బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ అసలు కారణం ఏంటో వివరించే ప్రయత్నం చేశాడు. కానీ టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం 'నేను సెలక్టర్‌ను కాదు..' అని జవాబిచ్చాడు. టీమ్‌ఇండియా మాజీ పేసర్ అతుల్ వాసన్ ఒక ఓటీటీ షోలో ఈ అంశం మీద మాట్లాడుతూ 'గంభీర్ సెలక్ట్ చేయడు.. కేవలం రిజెక్ట్ మాత్రమే చేస్తాడు' అంటూ చురకలంటించాడు. భారత జట్టు ఎంపికలో కోచ్‌కు కూడా కీలక పాత్ర ఉంటుందని వివరించాడు. శ్రేయస్ అయ్యర్‌ను టీమ్‌లోకి ఎందుకు తీసుకోలేదో అతడు వివరంగా చెప్పి ఉండాల్సిందని ఈసందర్భంగా అతుల్ వాసన్ అన్నాడు. శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై పలువురు క్రీడాభిమానులు, విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. మంచి ఫామ్‌లో ఉన్న అతడికి జట్టులో చోటు కల్పించకపోవడం సరైన నిర్ణయం కాదంటున్నారు.

# 'మ్యాడ్' హీరో తొలి మూవీ ట్రైలర్ రిలీజ్

జూ. ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్.. ఇప్పటికే హీరోగా మూడు సినిమాలు చేశాడు. అవే 'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్', 'ఆయ్'. అయితే ఇతడు పరిచయ చిత్రం మాత్రం వాయిదాలు మీద వాయిదాలు పడుతూనే ఉంది. అప్పుడెప్పుడో 2022లో లాంచ్ చేశారు. ఇన్నాళ్లకు దానికి మోక్షం కలిగింది. జూన్ 6న థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. 'శ్రీశ్రీశ్రీ రాజావారు' పేరుతో తీసిన ఈ సినిమాలో నార్నే నితిన్?తో పాటు రావు రమేశ్, నరేష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. 'శతమానం భవతి' ఫేమ్ సతీశ్ వేగ్నేశ దర్శకుడు. తాజాగా రిలీజైన ట్రైలర్ బట్టి చూస్తే.. ఓ పల్లెటూరి కుర్రాడు. ఓ అమ్మాయిని ప్రేమిస్తుంటాడు. కానీ సిగరెట్ అలవాటు వల్ల ఇతడి జీవితంలో ఎక్కడలేని కష్టాలన్నీ వస్తాయి. చివరకు ఏమైంది? హీరో సిగరెట్ అలవాటు మానేశాడా లేదా అనేదే స్టోరీలా అనిపిస్తుంది. విజువల్స్ చూస్తుంటే రిచ్‌గా ఉన్నాయి గానీ ట్రైలర్ మాత్రం అంతంత మాత్రంగానే అనిపించింది. ప్రమోషన్స్ మీద మాత్రం టీమ్ అస్సలు దృష్టి పెట్టలేదు. మరి కారణాలేంటో వాళ్లకే తెలియాలి. వచ్చే వారం థియేటర్లలో కమల్ హాసన్ 'థగ్ లైఫ్' మూవీ రిలీజ్ కానుంది. దీనిపై కాస్తోకూస్తో హైప్ ఉంది. మరి దీంతో పోటీపడి 'రాజావారు' మూవీ ఏం చేస్తుందో చూడాలి?






# పెళ్లి తర్వాత శోభిత మొదటి బర్త్ డే.. చైతూ ఎక్కడ సెలబ్రేట్ చేస్తున్నాడంటే..!

టాలీవుడ్ క్యూట్ కపుల్ నాగ చైతన్య,శోభిత ప్రస్తుతం విదేశాల్లో హాలీడేస్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. ఇదే సమయంలో శోభిత దూళిపాళ బర్త్‌డే రావడంతో ఇంకేముంది చైతూ ఆమె బర్త్‌డేని గ్రాండ్‌గా ప్లాన్ చేసినట్టు తెలుస్తుంది. గత ఏడాది డిసెంబర్‌లో వీరిద్దరి వివాహం కాగా, పెళ్లి తర్వాత నాగ చైతన్య, శోభిత మొదటి సారి బర్త్‌డే వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో నాగ చైతన్య..శోభితకి ఊహించని గిఫ్ట్ అందించాడని తెలుస్తుంది. మరోవైపు అక్కడ ఉన్న తన స్నేహితులతో కలిసి నైట్ పార్టీ కూడా జరపనున్నాడట. ఇందుకు సంబంధించిన వార్త వైరల్ అయింది. ఇక సోషల్ మీడియాలో అంత యాక్టివ్‌గా ఉండని నాగ చైతన్య తన భార్య బర్త్‌డేకి మాత్రం అదిరిపోయే పోస్ట్ పెట్టాడు. శోభితతో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేస్తూ.. హ్యాపీ బర్త్ డే మై లేడీ అని పోస్ట్ చేశాడు. ఆ ఫోటోలో నాగ చైతన్య హ్యాండ్సమ్ లుక్‌తో కనిపిస్తున్నాడు. ఈ పిక్ నాగ చైతన్య సెల్ఫీ తీయగా, శోభిత ఆయన భుజం పై తల పెట్టుకుని ఉంది. ప్రస్తుతం ఈ సెల్ఫీని మోస్ట్ రొమాంటిక్ సెల్ఫీ అంటూ అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు. ఇక శోభిత బర్త్ డే అని తెలిసి అక్కినేని అభిమానులు, పలువురు సినీ ప్రముఖులు కూడా శోభితకి పుట్టిన రోజు విషెస్ చెబుతున్నారు. గతంలో శోభిత పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేసి అదరగొట్టింది. అయితే పెళ్లి తర్వాత కాస్త స్లో అయింది. ఇక శోభిత వచ్చిన వేళా విశేషం ఏంటో కాని నాగ చైతన్య తండేల్ రూపంలో పెద్ద హిట్ కొట్టాడు. ఈ చిత్రం చైతన్య కెరియర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. కాగా, సమంతతో విడిపోయిన తర్వాత కొన్నాళ్ల వరకు నాగ చైతన్య సోలోగానే జీవితాన్ని గడిపాడు. అయితే ఆ సమయంలోనే శోభితతో పరిచయం ఏర్పడింది. నాగ చైతన్య తనను ఫాలో అవుతున్నాడు అని తెలిసి ఆశ్చర్యపోయిన శోభిత తిరిగి ఫాలో అవ్వడం మొదలు పెట్టింది. ఇద్దరి మధ్య చాటింగ్ మొదలై, ఆ తర్వాత మీటింగ్స్ వరకు వెళ్లింది.ఒకరి భావాలు ఒకరికి నచ్చడంతో పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయి డిసెంబర్ 4న వివాహం చేసుకున్నారు.

## అఖిల్ అక్కినేని పెళ్లి.. సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానాన్ని అందించిన నాగార్జున దంపతులు



టాలీవుడ్ స్టార్ ఫ్యామిలీలలో ఒకటైన అక్కినేని ఇంటా మరోసారి పెళ్లిబాజాలు మోగనున్నాయి. గతేడాది నాగార్జున పెద్ద కొడుకు నటుడు నాగచైతన్య %-% శోభితా పెళ్లి జరుగగా.. తాజాగా అతడి చిన్న కొడుకు అఖిల్ కూడా పెళ్లి చేసుకోబోతున్నాడు. ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్డ్జీ కుమార్తె జైనబ్‌తో అఖిల్ నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. గత ఏడాది నవంబర్ 26న వీరి నిశ్చితార్థం జరగగా.. జూన్ 6న పెళ్లి చేసుకోబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదిలావుంటే తాజాగా అఖిల్ వెడ్డింగ్ కార్డుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశాడు నాగార్జున. శనివారం ఉదయం ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన నాగార్జున, అమల దంపతులు సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అఖిల్ వివాహ శుభలేఖను ఆయనకు అందించారు. ఈ సందర్భంగా నాగార్జున దంపతులు సీఎం రేవంత్ రెడ్డితో కాసేపు ముచ్చటించారు. అఖిల్ వివాహ ఏర్పాట్లు, సినీ విశేషాలపై సంభాషించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగార్జున దంపతులను ఆప్యాయంగా పలకరించి, అఖిల్‌కు పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. అక్కినేని కుటుంబం నుండి సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన అఖిల్ 'సిసింద్రీ' (1994) చిత్రంతో బాలనటుడిగా వెండితెరపై కనిపించారు. ఆ తర్వాత 'అఖిల్' (2015) సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత హలో, మిస్టర్ మజ్ను, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఏజెంట్ వంటి చిత్రాల్లో నటించిన కూడా ఇప్పటివరకు కెరీర్‌లో ఒక్క హిట్టు కూడా నమోదు చేయలేదు ఈ కుర్ర హీరో. ప్రస్తుతం అఖిల్ 'లెనిన్' అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాకు కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తుండగా, శ్రీలీల కథానాయికగా నటిస్తోంది.





## కాంపాక్ట్ బడ్జెట్‌లో పర్ఫెక్ట్‌గా చేసిన చిత్రమే 'స్కై': సినిమాటోగ్రాఫర్ రసూల్

మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "స్కై". ఈ చిత్రాన్ని వాలోర్ ఎంటర్ టైన్ మెంట్ స్టూడియోస్ బ్యానర్ లో నాగి రెడ్డి గుంటక, పృథ్వీ పెరిచెర్ల, శ్రీ లక్ష్మీ గుంటక, మురళీ కృష్ణంరాజు నిర్మిస్తున్నారు. పృథ్వీ పెరిచెర్ల దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న "స్కై" సినిమా నుంచి 'జర్నీ ఆఫ్ ఎమోషనల్ స్కై టీజర్' లాంఛ్ చేశారు. హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మూవీ టీమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ శృతి శెట్టి మాట్లాడుతూ – "స్కై" సినిమాలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ అవకాశం కల్పించిన దర్శక నిర్మాతలకు థ్యాంక్స్. మా టీమ్ అంతా మనసు పెట్టి ఈ మూవీకి వర్క్ చేశాం. వీలైనంత త్వరగా "స్కై" సినిమాను మీ ముందుకు తీసుకురావాలని ఎగ్జైటింగ్ గా ఉన్నాం. మా సినిమా ప్రతి ఒక్క ఆడియెన్ కు నచ్చుతుంది. అన్నారు. హీరో, నిర్మాత మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ – నన్ను నేను హీరోగా కంటే ఒక నటుడిగా భావిస్తా. ఈ సినిమాలో ప్రతిభ గల టీమ్ తో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. రీసెంట్ గా మా మూవీ స్క్రీనింగ్ చేసినప్పుడు నా క్యారెక్టర్ ను మర్చిపోయి సినిమాను ఎంజాయ్ చేశా. నేను ఎలా నటించాను అని మా టీమ్ మెంబర్స్ ను అడిగితే ఎంకరేజింగ్ గా చెప్పారు. మా టీమ్ లో రసూల్ గారి లాంటి చాలా ఎక్స్‌పీరియన్స్ టెక్నీషియన్ ఉండటం ఎంతో కాన్ఫిడెన్స్ ఇచ్చింది. త్వరలోనే "స్కై" మూవీతో మీ ముందుకు వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాం. అన్నారు. సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ మాట్లాడుతూ – ఒక కాంపాక్ట్ బడ్జెట్ లో పర్ఫెక్ట్ గా ఒక మూవీ చేస్తే ఎలా ఉంటుంది అనేందుకు మా "స్కై" సినిమా ఎగ్జాంపుల్. ఛాలెంజింగ్ గా తీసుకుని ఈ సినిమాకు ప్రతి ఒక్కరం పనిచేశాం. ఆ ప్రయత్నంలో సక్సెస్ అయ్యామని నమ్ముతున్నాం. డైరెక్టర్ పృథ్వీ పొయెటిక్ కథతో చాలా ప్యాషనేట్ గా ఈ మూవీని రూపొందించారు. మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుందని కోరుకుంటున్నా. అన్నారు. డైరెక్టర్ పృథ్వీ పెరిచెర్ల మాట్లాడుతూ – సినిమా మేకింగ్ అంటే ఏంటో, ఏ క్రాఫ్టులు కలిసి పనిచేస్తాయో అవగాహన తెచ్చుకుంటూ ఈ చిత్రానికి సన్నాహాలు చేసుకున్నాం. డైరెక్టర్ గా నాకు ఇది డెబ్యూ మూవీ. నేను ముందు ప్రొడ్యూసర్ నాగిరెడ్డి గారిని కలిశాను. ఆ తర్వాత రసూల్ గారిని కలిశాను. సినిమా మీద ప్యాషన్ తో మేమంతా వర్క్ చేశాం. ఇటీవల "స్కై" మూవీ షో చూసి మూవీ చాలా బాగుందని అంతా చెప్పారు. చాలా హ్యాపీగా ఫీలయ్యాం. మనకున్న బడ్జెట్ లో మంచి సినిమా చేయగలం, ఆడియెన్స్ కు ఒక సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వగలం అనే నమ్మకం కలిగింది. ఇలాంటి మంచి కథలు తెరపైకి తెచ్చే ప్రయత్నం చేస్తూనే ఉంటాం. అన్నారు.

## చిరు- అనీల్ మూవీ ఫస్ట్ షెడ్యూల్ పూర్తి.. విశ్వంభర జాడే లేదేంటి..!

మెగాస్టార్ చిరంజీవి కుర్ర హీరోలకి పోటీగా సినిమాలు చేస్తున్నారు. ఆయన నటించిన విశ్వంభర ఎప్పుడో విడుదల కావలసి ఉన్నా, వీఎఫ్ఎక్స్ వర్క్స్ వలన వాయిదా పడుతుందని అంటున్నారు. మల్లిడి వశిష్ఠ డైరెక్షన్‌లో, యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ సోషియో-ఫాంటసీ యాక్షన్ చిత్రంలో త్రిష కథానాయికగా నటించింది. కునాల్ కపూర్, ఆషికా రంగనాథ్ కీలక పాత్రల్లో నటించారు. ఎప్పుడో ఈ చిత్రం విడుదల కావలసి ఉన్నా ఈ సినిమా టీజర్‌లో వీఎఫ్ఎక్స్ నాణ్యతపై విమర్శలు రావడంతో, చిరంజీవి కొత్త టీమ్‌ను తీసుకొచ్చి మూవీకి మెరుగులు దిద్దిస్తున్నట్టు తెలుస్తుంది. విశ్వంభర సినిమా విడుదలను సెప్టెంబర్ 2025కి వాయిదా వేసే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. కాని ఇప్పటి వరకు మూవీ జాడే లేదు. ఈ ఆలస్యం అభిమానులను నిరాశపరుస్తున్నప్పటికీ, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా సినిమాను అందించాలని చిరంజీవి భావిస్తున్నారట. ఈ సినిమా బడ్జెట్ రూ. 150 కోట్ల నుంచి రూ. 200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. మరోవైపు విశ్వంభర షూటింగ్ ఎప్పుడో పూర్తి చేసిన చిరంజీవి ఇప్పుడు అనీల్ రావిపూడి దర్శకత్వంలో మూవీ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ జెట్ స్పీడ్ లో దూసుకుపోతుంది. ఆల్రెడీ మొదటి షెడ్యూల్ షూటింగ్ ను కూడా ఫినిష్ చేసుకుందట ఈ మూవీ. ఈ స్పీడ్ చూస్తుంటే అనీల్ రావిపూడి అనుకున్న దాని కన్నా ముందే ప్యాకప్ చెప్పేలా ఉన్నాడుగా రెండో షెడ్యూల్ ను కూడా రెడీ చేసేస్తున్నట్టు తెలుస్తుండగా ఈ మూవీ వచ్చే ఏడాది సంక్రాంతికి బాక్సాఫీస్ దగ్గర సందడి చేసేందుకు సిద్ధమైంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.